తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

శనివారం

5 జులై 2025

పేజీలు : 10

Follow :


# పకడ్బందీగా మెనూ అమలు చేయాలి

## పూలే, గురుకుల పాఠశాలలో కలెక్టర్ తనిఖీ



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని (కోటకొం డకు సంబంధించిన) పీ.ఎం. శ్రీ మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ముందుగా కోటకొండ రెసిడెన్షియల్ పాఠశాలకు వెళ్లిన కలెక్టర్ ఆ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీలతతో పాఠశాలలో చదువుతున్న విద్యార్థినుల సంఖ్య, విద్యార్థినుల సంఖ్య కుఅనుగుణంగా మరుగుదొడ్లు, స్నానపు గదులు ఉన్నాయా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల సంఖ్యకు సరి పడా తరగతి గదులు లేవని, అద్దె భవనం కావడంతో యజమానిని అదనపు గదులను నిర్మించాలని కోరినట్లు ప్రిన్సిపల్ కలెక్టర్‌కు తెలిపారు. అక్కడే ఉన్న భవన యజమానితో కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థినిల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అదనపు గదులను నిర్మించాలని యజమానికి కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు వస్తాయని అంతలోపు మీరు అదనపు గదులను నిర్మించాలని యజమానికి చెప్పారు. పాఠశాలలోని పలు తరగతి గదులకు వెళ్లిన కలెక్టర్ విద్యార్థినులతో మాట్లాడారు. పదో తరగతి గదిలోకి వెళ్లిన కలెక్టర్ గతేడాది సాధించినట్టు ఈ సారి కూడా వంద శాతం ఫలితాలు సాధించాలని సూచించారు. 600 లకు 600 మార్కులు ఎవరెవరు సాధిస్తారని విద్యార్థినులను ప్రశ్నించగా అందరం 600 మార్కులు తెచ్చుకుంటామని తెలపగా అందుకు తగ్గట్టు సాధన చేయాలని కలెక్టర్ తెలిపారు. తరగతి గదులను పరిశీలించిన తర్వాత అదనపు గదులను నిర్మించాలని మరోసారి భవన యాజమానికి కలెక్టర్ సూచించారు. పాఠశాలలోని వంట సామాగ్రి, బియ్యం బస్తాలను, వంటగదిని ఆమె పరిశీలించారు. మెనును తప్పక పాటించా లని ఆదేశించారు. వారానికి ఎన్ని సార్లు నాన్ వెజ్ ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానికంగా గల సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల పాఠశాల/ కళాశాలను కలెక్టర్ తనిఖీ చేశారు.

మిగతా 5లో..

# ఆదర్శప్రాయుడు దొడ్డి కొమరయ్య

## యువత స్ఫూర్తిగా తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాల నడిగడ్డ,జూలై 4 (జనం సాక్షి)** తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శమని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొము రయ్య వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుండి నడిపించి తెలంగాణ కొరకు పాటుపడిన దొడ్డి కొమరయ్యను తెలంగాణ ప్రభుత్వం గుర్తించి జయంతి, వర్ధంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

భూమి కోసం, భుక్తి కోసం,బానిస బంధాల నుంచి విముక్తి కోసం,వెట్టి చాకిరి నిర్మూలన కోసం నడుం బిగించిన తొలి అమరుడని అన్నారు. పేదల ను చైతన్యపర్చడంతో పాటు వెట్టిచాకిరికి వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య చూపిన సాహసం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, ఏ.ఓ. భూపాల్ రెడ్డి, ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ నిశిత, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, జి.యం ఇండస్ట్రీస్ రామ లింగేశ్వర్ గౌడ్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'టాస్క్'ను విశ్వవిద్యాలయానికి అనుసంధానిస్తాం



## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్, జూలై04 (జనంసాక్షి):** మహబూబ్ నగర్ టాస్క్ సెంటర్‌ను హైదరాబాద్‌లోని స్కిల్ విశ్వవిద్యాలయానికి అనుసంధానం చేస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాడు మహబూబ్ నగర్ పట్టణంలోని రైల్వే స్టేషన్ ఆవరణలోని మున్సిపల్ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ శిక్షణా కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెద్దపల్లి తర్వాత రెండవది మన మహబూబ్ నగర్ టాస్క్ సెంటర్ అని ఆయన గుర్తు చేశారు. మహబూబ్ నగర్‌లోని టాస్క్ సెంటర్‌లో అన్ని రకాల కోర్సులకు అడ్వాన్స్ కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని, ఇంటర్మీడియట్ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన విద్యార్థులు ఎవరైనా టాస్క్ శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందవచ్చునని ఆయన చెప్పారు. టాస్క్ శిక్షణా కేంద్రంలో మొదటి బ్యాచ్‌లో 50 మంది విద్యార్థులకు అవకాశం కల్పించారని ఆయన చెప్పారు. మెట్టు గడ్డ ప్రాంతంలోని వెజ్ నాన్ వెజ్ మార్కెట్‌కు కేటాయించిన స్థానంలో టాస్క్ సెంటర్ కోసం శాశ్వత భవనాన్ని నిర్మిస్తున్నట్లు ఆయన చెప్పారు. అంతకుముందు పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి కృషి చేసే ఎమ్మెల్యే మహబూబ్ నగర్‌కు దొరకడం వల్లనే మహబూబ్ నగర్‌కు అనేక విద్యా సంస్థలు వస్తున్నాయన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న కృషి ఫలితంగానే పాలమూరు యూనివర్సిటీకి ఇంజనీరింగ్ కళాశాల, లా కళాశాల వచ్చాయని అలాగే ఐఐఐటి కళాశాలను మహబూబ్ నగర్‌కు తెచ్చారని ఆయన గుర్తు చేశారు. ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నాసికరం బియ్యంపై ఫిర్యాదు చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**తూప్రాన్ జులై 4 (జనం సాక్షి):** నాణ్యత లేని నాసిరకం బియ్యం ఇతర నాణ్యతలేని ఏవైనా సరుకులు పాఠశాలకు సరఫరా సరఫరా చేస్తే వెంటనే మండల అధికారులకు ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ (గర్ల్స్),వెల్దుర్తి మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలికల పాఠశాలను, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలను శుక్రవారం కలెక్టర్ సందర్శించారు. రెసిడెన్షియల్ పాఠశా లలు కళాశాలలు సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 11లో..

# మాజీ సీఎం రోశయ్య సేవలు చిరస్మరణీయం

## - కలెక్టర్ పట్నాయక్



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** మాజీ ముఖ్య మంత్రి కొణిజేటి రోశయ్య రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్‌లో దివంగత రోశయ్య 92వ జయంతిని అధికారికంగా నిర్వహించారు. జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో జయసుధ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధి కారి ఉమాపతి, ఎస్సీ కార్పొ రేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, డీపీఆర్ఓ రషీద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యుపిఎస్ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ



**మక్తల్, జూలై 04 (జనంసాక్షి) :** యుపిఎస్ పాఠశాలను ఎంఈఓ అనిల్ గౌడ్ పరిశీలించారు. మఖ్తల్ మండలంలోని యుపిఎస్ దాసరి దొడ్డి పాఠశాలలో మధ్యాహ్నం భోజన నాణ్యతను పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఉచిత పుస్తకాలు, స్కూల్ డ్రెస్, బేస్ లైన్ టెస్ట్, కొత్త అడ్మిషన్లపై ఉపాధ్యాయులతో చర్చించారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం రమేష్, రుక్మన్, వెంకటేష్, గురు రాజ్, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, సమావేశంలో పాల్గొన్నారు.

## ఎన్నికల నియమనిబంధనాలపై బిఎల్‌ఓలకు అవగాహన



**రాజాపూర్, జులై4(జనంసాక్షి) :** మండల కేంద్రంలో గల రైతు వేదికలో ఏర్పాటు చేసిన, ఎన్నికల నియమనిబంధనాలపై పోలింగ్ స్టేషన్లలోని బూత్ లెవల్ అధికారులకు అవగాహన సదస్సు కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ పాల్గొని మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన బిఎల్‌ఓ అందరికి, ఎన్నికల నియమనిబంధనాలపై పలు సూచనలు చేశారు. ఈ బిఎల్‌ఓల అవగాహన సదస్సులో తహసీల్దార్ రాధాకృష్ణ, శ్రీనివాస్, శ్రీకాంత్, మంజుల, యాదయ్య పాల్గొన్నారు.

## అభిమన్యు రెడ్డి ఆర్థిక సహాయం ఒక ఓదార్పు

**రాజాపూర్, జులై4 (జనంసాక్షి) :** రాజాపూర్ మండలంలో ఆర్థిక సహాయం కావలంటే గుర్తుకు వచ్చే పేరు అభిమన్యు రెడ్డి అని మండల ప్రజలు అంటున్నారు. ఎందుకంటే మండల పరిధిలో ఏ గ్రామంలో ఎవరు చనిపోయిన ఆ ఇంటికి అదే రోజు అంత్యక్రియలకు 5000 రూపాయలు యువసేన సభ్యులు అందజేస్తారు. కానీ ఆ సమయంలో నే ఎందుకు ఇస్తారు. అని ఎవరైనా అంటే ఆ సమయంలో వారికి అదే ఒక ఓదార్పు అని ఆర్థిక సహాయం పొందిన వారు అంటున్నారు. శుక్రవారం రోజున ఖానాపూర్ గ్రామనికి చెందిన బ్యాగరి బాలయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్తాఫా, వెంకట్ రెడ్డి, యాదగిరి, శేఖర్, రాజేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమన్యు యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక పరిపాలనలో రోశయ్య ఆదర్శం

### జిల్లా కలెక్టర్ సంతోష్






**గద్వాల నడిగడ్డ, జులై 4 (జనం సాక్షి):** రాష్ట్ర ఆర్థిక పరిపాలనలో కొణిజేటి రోశయ్య చూపిన సామర్థ్యం అందరికి ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. శుక్రవారం ఐడీఓసీ ఆవరణలో కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య ప్రజలపై ప్రేమ, పరిపాలనపై శ్రద్ధ,పని పట్ల నిబద్ధత,ఇవన్నీ ఆయన వ్యక్తిత్వానికి ఆయుధాలుగా నిలిచాయని అన్నారు. రోషయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వంలో 16 సార్లు ఆర్థిక శాఖ మంత్రి హోదాలో బడ్జెట్ ప్రవేశపెట్టి అరుదైన ఘనత సాధించారని తెలిపారు. ఆయన ప్రజాసేవకు గౌరవంగా, ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని అధికారిక కార్యక్రమంగా నిర్వహిస్తోందని తెలిపారు.ఆర్థిక రంగంలో స్థిరత్వాన్ని తీసుకురావడంలో ఆయన కీలక భూమిక పోషించారని తెలిపారు. ప్రతి బడ్జెట్ ఉపాధి, ఆరోగ్యం,విద్య, వైద్య, వృద్ధి లక్ష్యాలను కలగలిపే చక్కటి రోడ్‌మ్యాప్‌గా రూపొందించే వారని తెలిపారు. ఆయన నిజాయితీ, క్రమశిక్షణ, నిరాడంబరత, సమర్థత, ప్రజాసేవలో అంకితభావంతో సామాన్య స్థాయిలో నుంచి అత్యున్నత స్థానాలకు ఎదిగిన కొణిజేటి రోశయ్య జీవితం ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, ఏ.ఓ భూపాల్ రెడ్డి, ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ నిషిత, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, జి.యం ఇండస్ట్రీస్ రామ లింగేశ్వర్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా పోలీస్ కార్యాలయంలో రోశయ్య జయంతి**

**- నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు**

**గద్వాల నడిగడ్డ,జులై 4 (జనం సాక్షి)**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా టి. శ్రీనివాస రావు రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య పరిపాలనపై శ్రద్ధ, పని పట్ల నిబద్ధత,ఇవన్నీ ఆయన వ్యక్తిత్వానికి ఆయుధాలుగా నిలిచాయని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చెయ్యడంతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వంలో 16 సార్లు ఆర్థిక శాఖ మంత్రి హోదాలో బడ్జెట్ ప్రవేశపెట్టి అరుదైన ఘనత సాధించారని తెలిపారు. , ఆయన సేవా తత్వం, ప్రజలపట్లకలిగిన కట్టుబాటు ప్రతి అధికారికి ప్రేరణగా నిలిచయని, ఆయన ప్రజాసేవకు గౌరవంగా, ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని అధికారిక కార్యక్రమంగా నిర్వహిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో సాయుధ దళ డి.ఎస్పీ నరేందర్ రావు, కార్యాలయ ఏ.ఓ .సతీష్ కుమార్,పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

**నారాయణపేట జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో** మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీసు యంత్రాంగం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్‌లు రోశయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో ఆర్ ఐ నరసింహ, ఎస్సై నరేష్, సునీత, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# బహిరంగ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

**రాయికోడు,జూలై 4,(జనం సాక్షి)** జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా హైదరాబాదులోని లాల్ బహదూర్ స్టేడియంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు రాయికోడు మండలం నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విదర్శన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్ ల ఆధ్వర్యంలో సుమారు 70 వాహనాలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్,వైస్ చైర్మన్ వినయ్ కుమార్,మాజీ వైస్ చైర్మన్ మహంకాళి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఒగ్గు శ్రీనివాస్ భీమన్న విట్టల్ చాలికి రాజకుమార్ ఎం శివకుమార్ ప్రవీణ్ పాటిల్ బాసిత్ పటేల్ సంఘయ్య స్వామి ఉమర్కన్ సంగమేష్ వీరేందర్ పటేల్ శ్రీనివాస్ బసవరాజ్ ఎండి రఫీక్ ఆర్ రాజకుమార్ బాలయ్య వీరేశం ఒగ్గు మాణికప్ప దయానంద్ భద్రమూల విట్టల్ పలు గ్రామాల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.



# మంత్రి దామోదర్ రాజనర్సింహ కృషితో ఏటిసి సెంటర్ మంజూరు

**- హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు**

**రాయికోడు, జూలై 4 (జనం సాక్షి)**

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక ఛోరువతో రాయికోడు మండలానికి రూ. 45.15కోట్లతో (ఏటిసి) అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఐటిఐ మంజూరైనట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు తెలిపారు. శుక్రవారం రాయికోడ్‌లో ప్రజాప్రతినిధుల సమక్షంలో ఇందుకు సంబంధించిన జీవో కాపీని మంత్రి దామోదర్ సూచన మేరకు విడుదల చేశారు. మండలానికి ఇంత పెద్ద ప్రాజెక్టు రావడంతో మండల ప్రజలు యువకులు నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈఏటిసి సెంటర్ ద్వారా ఆందోల్ నియోజక వర్గంతో పాటు నారాయణఖేడ్ జహీరాబాద్ నియోజకవర్గాల విద్యార్థులకు మంచి విద్య చేకూరుతుందన్నారు. మంత్రి ప్రత్యేక చొరవతో బుదేర నుండి 80 కోట్ల రూపాయలతో శిరూర్ వరకు డబులు రోడ్డు నిర్మాణం పనులు కొనసాగుతున్నయన్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే వాహనదారులకు ఎలాంటి టోల్ రుసుము లేకుండా సిటీ ప్రాంతానికి వెళ్ళవచ్చు అన్నారు. రైకోడ్ మండలానికి ఇంత పెద్ద ప్రాజెక్టు తీసుకువచ్చిన మంత్రి దామోదర్ రాజనర్సింహకు రుణపడి ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్, వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్, కులకర్ణి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్, మాజీ వైస్ చైర్మన్ మహంకాళి, ఆత్మ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్, నాయకులు జ్ఞానేశ్వర్ ఏం శివకుమార్ భీమయ్య బాసిత్ పటేల్ పలువురు నాయకులు ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.



# పేదోడి సొంతింటి కల నేరవేర్చిన ప్రభుత్వం

**ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల అందజేత**

**టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి**



**నంగునూరు, జులై 4 (జనం సాక్షి)**
పేదోడి సొంతింటి కలను నెవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనిదని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. శుక్రవారం నంగు నూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల ఎంపీడీఓ లక్ష్మప్పతో కలిసి లబ్ధిదారులకు 40 ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. 4 దశల్లో రూ.5లక్షల ఆర్థిక సహాయం అందుతుందని, 400-600 చదరపు అడుగులలో ఇల్లు నిర్మించుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం మంజూరు పత్రాల పంపిణీ పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశామని తెలిపారు. ప్రజాపాలన ప్రభుత్వం ప్రతి నియోజకవర్గనికి రూ.3500 మంజూరు పత్రాలు పంపిణీ చేసిందని అందులో భాగంగానే ఈరోజు నంగునూర్‌కు 40 ఇండ్లకు మంజురి పత్రాలు పంపిణీ చేసుకున్నామని వెల్లడించారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మిం చుకొని సహాయం పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తప్పేట శంకర్, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెలికాని యాదగిరి, దాసరి కిషన్, అనరాజ్ నాగరాజు, తుపాకుల శ్రీనివాస్, సాదుల పవన్, దేవులపల్లి రాజు, మండల కార్యకర్తలు, బాగు శ్రీకాంత్, జంగిటి శ్రీనివాస్, గౌర బోయిన సంపత్, గోనెపల్లి శివ, దేవులపల్లి శ్రీకాంత్, రంగు రంజిత్, అనీల్, శేఖర్, ప్రసాద్, నర్సింలు, సాగర్‌లు పాల్గొన్నారు.

# అత్యంత నిరుపేదలను విస్మరించి కార్యకర్తలకే ఇండ్ల పంపిణీ

**- సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి**



**చేర్యాల జూలై 04 (జనంసాక్షి) :**
చేర్యాల మండల కేంద్రం కళ్యాణి గార్డెన్‌లో శుక్రవారం గురువారం జరిగిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పట్టాల పంపిణీ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారికంగా జరగవలసిన ఈ కార్యక్రమం అధికార కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మీటింగును తలపించే విధంగా జరిగిందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి జిల్లా కలెక్టర్ హెూదాను మరిచి కాంగ్రెస్ నాయకురాలుగా వ్యవహరించడం సరైంది కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టర్ హైమావతి ప్రవర్తనకు నిరసనగా అంబేద్కర్ విగ్రహం ఎదురుగా నిరసన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల లిస్టులో కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకే ప్రస్తుతం ఇండ్లు ఉన్న వాళ్లకే మళ్లీ కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామాల్లో అత్యంత నిరుపేదలు పూరి గుడిసెల్లో నివసించే వారిని ఇండ్లు లేని వికలాంగులను, వితంతువులను విస్మరించారని నిన్న వెలువరించిన ఇండ్ల లబ్ధిదారుల ప్రొసీడింగ్ లిస్టును ఉన్నతాధికారులు పునసమీక్షించాలని ఈ లిస్టును రద్దుపరిచి గ్రామాల్లో ఉన్న అత్యంత నిరుపేదలకు ఇండ్లను కేటాయించి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పున సమీక్ష జరిపి నిజమైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ వచ్చేలా చూడాలని లేనిపక్షంలో పేదలందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శెట్టిపల్లి సత్తిరెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్, రాళ్ల బండి నాగరాజు, రాళ్ళబండి భాస్కర్, ముస్త్యాల ప్రభాకర్, ఇప్పకాయల శోభ, బోయిని మల్లేశం, ఎర్రబోస్ అశోకు, ఎండి హస్గర్, ఇబ్రహీం, రాళ్లబండి భాస్కర్, తుప్పతి రాజు, దండమైన భాస్కర్, మెర్గోజు ప్రవీణ్, ఎండి ఏజాస్, బాలస్వామి, బొంగోని భాస్కర్, ముస్త్యాల మల్లయ్య,నక్క బాల్ రాజు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి అభివృద్ధిని జీర్ణించుకోలేకనే ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారం

**తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట నాయకులు సొంటం శశి కుమార్ గౌడ్**



**కల్వకుర్తి జులై 04 (జనం సాక్షి)**
కల్వకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఫేకు సర్వేల పేరిట బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేపై దుష్ప్రచారం చేయటం సిగ్గుచేటని తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సొంటం శశి కుమార్ గౌడ్ అన్నారు. విద్యావేత్త అయిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గత తొమ్మిది ఏళ్లుగా ఎమ్మెల్సీగా, ప్రస్తుతం ఎమ్మెల్యేగా కల్వకుర్తి నియోజకవర్గం అభివృదే ధ్యేయంగా రాత్రి, పగలు కాలుకు బల్పం కట్టుకొని ప్రజల కోసం శ్రమిస్తున్న నాయకుడని కొనియాడారు. కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రజల నుంచి వస్తున్న ఆదరణను తట్టుకోలేక కొందరు బిఆర్ఎస్ నాయకులు కుట్రపూరితంగా ఎమ్మెల్యేపై పనిగట్టుకుని దుష్ప్రచారానికి దిగుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికైన నాటి నుంచి సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల కోసం రూ. 600కోట్ల నిధులను తీసుకొచ్చారని మరో రూ.400 కోట్ల అభివృద్ధి పనుల కోసం నిధులు తీసుకొచ్చేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో ముందంజలో ఉండేలనే దృఢ సంకల్పంతో ఆరు మండలాల రెండు మున్సిపాలిటీల్లో విద్య, వైద్యం, ఉపాధి పరిశ్రమల కోసం, రోడ్ల మౌలిక వసతుల కల్పన కోసం ఎమ్మెల్యే అనిత్యం పరితపిస్తున్నాడని చెప్పారు. ఇటీవలనే నియోజకవర్గంలో తలకొండపల్లి మండలం లో రూ. 200కోట్ల నిధులు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌ను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో శంకుస్థాపన చేయించారని ఆయన గుర్తు చేశారు. కొందరు బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే చేస్తున్నా అభివృద్ధి చూస్తుంటే ఇక్కడ మాకు రాజకీయ భవిష్యత్తు ఉండదని గ్రహించిన బిఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యేల పనితిరుపై సర్వే అంటూ ఫేక్ వార్తలును నియోజకవర్గంలో సామాజిక మాధ్యమంలో ప్రచారం చేస్తూ ఎమ్మెల్యేపై బురదజల్లే ప్రయత్నాలు ఆయన విమర్శించారు. ఎమ్మెల్యే కాసిరెడ్డి నారాయణ రెడ్డి పైన అసత్యాలు ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నేతలకు స్థానిక సంస్థ ఎన్నికలలో ప్రజలు ఓటు ద్వారానే బుద్ధి చెప్తారని అన్నారు.




# అపురూపం శాకంబరి అలంకరణ

**చేర్యాల జులై 04 (జనంసాక్షి) :** చేర్యాల పట్టణంలోని దుర్గామాత ఆలయంలో శాకాంబరీ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో జరిగే ఈ ఉత్సవాలను ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రారంభించారు. వేదమంత్రాల నడుమ కలశాలలో నింపిన పుణ్య జలాలు, పంచామృతాలతో అమ్మవారికి అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. శాకాంబరీ ఉత్సవాల్లో దుర్గామాత అమ్మవారిని కూరగాయలు, పూలదండలు, తమలపాకులు, పసుపుకొమ్ములు, నిమ్మకాయలు, పండ్లతో అలంకరించగా శాకాంబరీ దేవిగా దర్శనమిచ్చారు. ఈ ఉత్సవం ఆషాఢ మాసంలో సంప్రదాయబద్ధంగా జరుగుతుందని వేదపండితులు మర్మముల రామన్న తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అష్టోత్తర కళాశాభిషేకం కుంకుమార్చన కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం కిటకిడిలాడింది. అమ్మవారు ఒక్కొక్క రూపంలో భక్తులకు దర్శనమిచ్చి కనువిందు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు అన్న ప్రసాద కార్యక్రమం చేపట్టగా భక్తులు పెద్ద ఎత్తున స్వీకరించారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి





**చేర్యాల జూలై 04 (జనంసాక్షి) :** ద్విచక్ర వాహనంతో రోడ్డు దాటుతుండగా ఇన్నోవా వాహనం ఢీకొని ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చేర్యాల పట్టణంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మద్దూరు మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన కొమ్మూరి నరసింహారెడ్డి (60) తన వ్యక్తిగత పనుల నిమిత్తం చేర్యాలకు వచ్చి అయ్యప్ప దేవాలయం పరిసర ప్రాంతంలో తన ద్విచక్ర వాహనంతో మూల మలుపుతుండగా వెనుక నుండి అతివేగంగా వస్తున్న ఇన్నోవా కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వారి మృతితో నర్సాయపల్లి గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ ఘటనపై చేర్యాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# గణేష్ నగర్‌లో మౌలిక వసతులు కల్పించండి

**- కమిషనర్‌కు కాలనీ వాసుల వినతి**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
నారాయణపేట పట్టణంలోని మెట్రో ఫంక్షన్ హాల్ వెనుక గల అశోక్ నగర్ (గణేష్ నగర్)లో కనీస వసతులు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కాలనీ ఏర్పడి దాదాపు 8 ఏళ్లు గడుస్తున్నా అధికారులు ఇంతవరకు కనీస వసతులు అయిన రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారు. అలాగే బిసి కాలనీ నుంచి వచ్చే నాలా మురుగు నీరు, వరద నీరు డ్రైనేజీ వ్యవస్థ లేక పోవడంతో ఇళ్ల మధ్యలో నీరు నిలుస్తూ ఇబ్బందులుపడుతున్నారు. దాంతో డి.మల్లేష్, పళ్ల వెంకట్ రాములు ఆధ్వర్యంలో కాలనీ వాసులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ బోగేశ్వర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. కమిషనర్ స్పందిస్తూ వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## యువత దొడ్డి కొమురయ్యను పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

**- నంగునూరు మండలం కురుమ సంఘం అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ బెదురు తిరుపతి**

**నంగునూర్, జులై 4 (జనం సాక్షి)**

తెలంగాణ పోరాట యోధుడు భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం తొలి అమరుడు దొడ్డి కొమురయ్యను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా నంగునూరు మండలం కేంద్రం సిద్దన్నపేట ఎక్స్ రోడ్ వద్ద కురుమ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించి అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బెదురు తిరుపతి కురుమ సంఘం అధ్యక్షులు, కురుమ సంఘం సభ్యులు నకిర్త రాజమల్లు, ఓరిగంటి మల్లేశం, ముత్యాల వెంకటస్వామి, బెదురు నర్సింలు, కంతుల కొమురవెల్లి, ఎట్ల సాయి, బెదురు శీను, కొన్నే సంపత్,బెదురు వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## చదువుకు పేదరికం అడ్డు కాదు

**- ప్రొబిషనరీ ఎస్ఐ సమత**




**చేర్యాల జులై 04 (జనంసాక్షి) :** చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్ ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాలు, అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, సోషల్ మీడియాలో జరిగే స్కాములపై హుస్నాబాద్ ప్రొబిషనరీ ఎస్ఐ సమత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత అని,చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కాకుండా ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో హుస్నాబాద్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య, మహిళా కానిస్టేబుళు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ,స్కూల్ హెడ్మాస్టర్ పద్మలత, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూ, టై పంపిణీ

**నాగల్గిద్ద జులై 4 (జనం సాక్షి)**

దోర్నాల సర్పంచ్‌గా గ్రామానికి సేవలు అందించిన లింగప్ప పాటిల్ వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు షూ, టై అందజేశారు. శుక్రవారం మనూర్ మండలంలోని తౌర్నల్ గ్రామంలో మాజీ సర్పంచ్ లింగప్ప పాటిల్ 19 వర్ధంతి ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ పాఠ శాలలో విద్యార్థులకు మాజీ సర్పంచ్ లింగప్ప పటిల్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మనూర్ మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంగమే శ్వర్ పాటిల్ విద్యార్థులకు బూట్లు, టైలు, బెల్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంగమేశ్వర్ పాటిల్ మాట్లాడారు. వాళ్ల స్ఫూర్తితోనే మంచిగా చదివి తల్లిదండ్రుల కలలు ఉపాధ్యాయుల కలలు నెరవేర్చ డానికి ఇప్పటినుండే అలపర్చుకోవాలన్నారు. లింగప్ప పాటిల్ అందించిన సేవలు మర్చిపోలేనివని ఖేడ్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివ కుమార్ పాటిల్, అంబోజీ, తదితరులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బసవరాజ్ పాటిల్, అడ్వకేట్, మల్లికార్జున్ పాటిల్, చంద్రశేఖర్ పాటిల్, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, నిర్మల, అంగన్వాడి టీచర్ సునీత, అంబోజి, కాలేద్, ఈరన్న, కేకే నర్సింలు, ఆపేద్, రాములు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణ రక్షణకు రక్తదానం కీలకం




- నేడు సంగారెడ్డిలో రక్తదాన శిబిరం
- హాజరుకానున్న టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి
- ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ సాహితీ రాము

**సంగారెడ్డి జులై 04 (జనం సాక్షి)**

ప్రాణ రక్షణకు రక్తదానంతో కీలకమని సాహితీ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ సాహితీ రాము అన్నారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ఈనెల 5 శనివారం సాహితీ రాము జన్మదినం సందర్భంగా సాహితీ ఆసుపత్రి సౌజన్యంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.

సంగారెడ్డి పట్టణంలోని రైతు బజార్ ఎదురుగా ఉన్న సాహితీ ఆస్పత్రిలో శిబిరా న్ని నిర్వహించనున్నారు. ఈ శిబిరానికి టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, డాక్టర్ కూడా వేణుగోపాల కృష్ణ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా సాహితీ రాము మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్నారు. ఆరోగ్యవంతులు సంవత్సరానికి కనీసం ఒక్కసారి రక్తదానం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రక్తం అవసరమైన వారి ప్రాణాలను రక్షించడంలో రక్తదానం కీలక పాత్ర పోషిస్తుందని, ఆసక్తి ఉన్నా దాతలు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.




## రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు విద్యార్థిని ఎంపిక

**మల్దకల్ జులై 4 (జనంసాక్షి)**



జోగులాంబ గద్వాల జిల్లాలో ఫుట్బాల్ అసోసియేషన్ ఏర్పడిన తర్వాత రాష్ట్రస్థాయి పోటీలకు మొట్టమొదటి సబ్ జూనియర్ బాలికల టీం అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన 9వ తరగతి విద్యార్థిని తేజస్విని ఎంపికైనట్లు ఎ ా ం . ్ శ ా ల ప్రధానోపాధ్యాయులు నరేష్ తెలియజేశారు. ఎంపికైన తేజస్వినికి,వ్యాయామ ఉపాధ్యాయుడు ఆనంద్ కుమార్‌కు అభినందనలు ఫుట్బాల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు బండల వెంకట్రాములు,సెక్రటరీ విజయ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ నెలలో 8 నుండి 10 వరకు రాష్ట్ర ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అదిలాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటుందని ఆనంద్ కుమార్ తెలియజేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వి లక్ష్మీనారాయణ విద్యార్థిని అభినందించి శాలువాతో సన్మానించారు. ఎంపిక పట్ల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, అమ్మా ఆదర్శ పాఠశాల చైర్మన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

### కురుమ సంఘం ఆధ్వర్యంలో

## దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు



**చేర్యాల జులై 04 (జనంసాక్షి) :**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 79 వర్ధంతిని పురస్కరించుకుని చేర్యాల పట్టణంలోని శుక్రవారం అంగడి బజార్ వద్ద దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నాడు జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాడి చరిత్రలోనే రాక్తక్షరాలతో లిఖించిన అద్భుత సందర్భం అని అన్నారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎదురొడ్డి రజాకారుల తుపాకి తూటాలకు నేలకొరిగిన తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర నాయకులు మీస సత్యనారాయణ, అందే బీరయ్య, అందె అశోక్, అందె నాని బాబు, శేవల్ల రాజయ్య, జంగిలి యాదగిరి, చెవిటి లింగం, కామల్ల అనిల్, ఈరి భూమయ్య, పోరండ్ల వెంకటేష్, కత్తుల భాస్కర్ రెడ్డి,గౌండ్ల శ్రీనివాస్, పెండ్యాల రాజు, సిద్ధిరాం భద్రయ్య,అమరగొండ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుని కలిసిన అదెల్లి రవీందర్



**సంగారెడ్డి జులై 04 (జనం సాక్షి)**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన రామచంద్రారావును భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్ శుక్రవారం హైదరాబాదులో కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల రమేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు స్వప్న ఉన్నారు.

## మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

**కొత్తపల్లి జూలై 4 (జనం సాక్షి)**

కోడంగల్ నియోజకవర్గం కొత్తపల్లి మండలంలోని భూనీడు, నిడిజింత, పెద్దాపూర్, మన్నాపూర్ గ్రామాలలో ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. శుక్రవారం రోజు ఎంపీడీవో కృష్ణారావు ఆధ్వర్యంలో మండలంలో మొత్తం 66 కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మైనార్టీ ముస్లిం మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, షేక్ మీరాన్, రఫీ తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు





**రాజాపూర్, జులై4(జనంసాక్షి) :** హైదరాబాద్ ఎల్బీస్టేడియంలో, గ్రామ స్థాయి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులకు రాజ్యాంగ పరీరక్షణపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులో పాల్గొనడానికి రాజాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున కార్గే పాల్గొని గ్రామ స్థాయి అధ్యక్షులకు పలు సూచనలు చేయనున్నట్లు రాజాపూర్ గ్రామాధ్యక్షుడు గోనేల రమేష్ తెలిపారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు కృష్ణయ్య, నాయకులు పోలేపల్లి యాదయ్య, గోవర్ధన్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ శేఖర్ గౌడ్, శివ,విక్రమ్ రెడ్డి, నసీర్ వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తలే నా బలం, నా బలగం

**- ఆర్టీసీ బస్సులో కార్యకర్తలతో ఖార్గే సమావేశానికి బయలుదేరిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి బ్యూరో జులై 04 జనంసాక్షి :** తన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల తో హైదరాబాదులో జరిగే గ్రామ అధ్యక్షుల సమ్మే ళన బహిరంగ సభకు ఆర్టీసీ బస్సులో వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి బయలుదేరి వెళ్లారు. వనపర్తి పట్టణంలో సమావేశానికి వెళ్లే బస్సులకు జెండా ఊపారు.వనపర్తి మండలానికి కేటాయిం చిన ఆర్టీసీ బస్సులో తాను ప్రయాణం చేస్తూ కార్యకర్తల మధ్యన తన ప్రయాణాన్ని ఎంతో ఉత్సాహంగా గడిపారు. సెల్ఫీలు తీసుకుంటూ వారితో మాట్లాడుతూ తన ప్రయాణాన్ని కొనసాగించారు.




# గ్రంధాలయ చైర్మన్, సెక్రెటరీని నిలదీసిన పాఠకులు





**గద్వాల నడిగడ్డ, జులై 4 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో మౌలిక వసతులు కల్పించాలని శుక్రవారం పాఠకులు, నిరుద్యోగులతో పాటు బిఆర్ఎస్వి నాయకులు కురువ పల్లయ్య గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, సెక్రటరీ శ్యాం సుందర్ నిలదీశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ గ్రంథాలయ సెక్రటరీ నెలకు రెండు మూడు సార్లు వస్తున్నారని ఇక్కడ చాలా రోజుల నుంచి బాత్రూమ్స్ లెట్రిన్ రూమ్స్ విపరీతమైన దుర్గంధం వాసన వస్తుంది అని, ఎన్నిసార్లు విన్నవించిన కూడా పట్టించుకోవడంలేదని, ఈ వాసనకు ఇక్కడ కూర్చోలేకపోతున్నామని పాఠకులు ఆవేదన చెందడం బాధాకరమని అన్నారు. గ్రంథాలయ సెక్రటరీ కనీసం గ్రంథాలయంను పరిశుభ్రంగా ఉంచడం లేదని, వెంటిలేటర్స్ సరిగా లేవని, కూర్చున్న కుర్చీలు దుమ్ముతో కూడి శుభ్రం చేసే పరిస్థితి లేదని, తాగడానికి వాటర్ సరిగా పెట్టడం లేదని అన్నారు. అదేవిధంగా మంత్లీ మ్యాగజైన్స్ కానీ గ్రంథాలయం కు సంబంధించిన మెటీరియల్స్ కానీ తీసుకురావడం లేదని పాఠకులు వాపోతున్నారని అన్నారు. కింది సాయి ఉద్యోగస్తులకు సెక్రటరీ సరైన సమయంలో జీతాలు చేయక వారి నుంచి లంచాలు ఆశిస్తున్నారని కొంతమంది వాపోతున్నారని అన్నారు. మీకు జీతాలు చేయాలంటే నాకు ముడుపులు చెల్లించాలని డిమాండ్ చేస్తున్న సెక్రటరీ, సెక్రటరీ మీద చైర్మన్, చైర్మన్ మీద సెక్రటరీ ఒకరి మీద ఒకరు నిందలు వేసుకుంటున్నారు తప్ప ఇక్కడ సమస్యలను పరిష్కారం చేసే పరిస్థితి లేకపోవడం దౌర్భాగ పరిస్థితి అన్నాను అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రంధాలయాలను గాలికి వదిలేసి నిరుద్యోగులను చదువుకునే పరిస్థితి లేకుండా చేయడం దుర్మార్గం అని,అన్ని జిల్లాలలో గ్రంథాలయ భవనాలు ఉంటే మన జోగులాంబ గద్వాల జిల్లాలో గ్రంథాలయ భవనం మధ్యలోనే ఆపివేయడం దురదృష్టకరమన్నారు. ఇక్కడ ఉన్న పాలకులకు ఈ గ్రంథాలయం పైన చిత్తశుద్ధి లేకపోవడం సిగ్గుచేటు అని అన్నారు.ఇంత జరుగుతున్న ఇక్కడ ఉన్న చైర్మన్ కూడా స్పందించకపోవడం ఇది కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యమని పాఠకులు వాపోతున్నారు అని అన్నారు. మండలాల్లో ఉన్నటువంటి గ్రంథాలయ పరిస్థితి చాలా దారుణం అక్కడ పట్టించుకునే పరిస్థితి లేదు. గట్టు మండలంలో విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ అక్కడ పని చేయకుండా జిల్లా కేంద్రంలో ఉంటూ జీతాలు తీసుకునేలా ప్రోత్సహిస్తున్న సెక్రటరీ.వడ్డేపల్లి లో పనిచేసే రికార్డ్ అసిస్టెంట్ కరుణాకర్ కి ఐదు నెలల జీతాలు చెల్లించలేదు. జీతాలు చెల్లించుటకు ముడుపులు చెల్లించాలని కార్యదర్శి బహిరంగనే అడుగుతున్నాడు అని ఉద్యోగస్తులు బోరు అంటున్నారని,వీటి అన్నింటికీ నిర్లక్ష్యమునకు కారణం గ్రంథాలయ సెక్రెటరీ శ్యామ్ సుందర్ యే కాబట్టి జిల్లా కలెక్టర్ తక్షణమే గ్రంథాల సెక్రెటరీని తొలగించి రెగ్యులర్ సెక్రెటరీ నియమించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ కి దృష్టికి తీసుకెళ్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బషీర్, మాధవ్, మహేష్, ఆఫ్రిద్, మహదేవ్, రంగస్వామి, యువరాజ్ పాఠకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పకడ్బందీగా మెనూ అమలు చేయాలి

ఆ పాఠశాల ప్రిన్సిపల్ నాగ మణి మాలతో పాఠశాల/ కళాశాల లో చదువుకుంటున్న విద్యార్థినుల సంఖ్యా వివరాలను తెలుసుకు న్నారు. ఇతర మౌలిక వసతి సదుపాయాలు ఏమేమి ఉన్నాయని ప్రశ్నించారు. సుమారు 650 మంది విద్యార్థినులు ఉన్నారని, చిన్న చిన్న సమస్యలు తప్పా మిగతా ఏమీ లేవని ప్రిన్సిపల్ తెలిపారు. ఇంటర్ తరగతి గదికి వెళ్లిన కలెక్టర్ ఎలా చదువుతున్నారని, మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థినులకు సూచి ంచారు. డిజిటల్ తరగతి గదిని, పాఠశాల ఆవరణలోని కిచెన్ గార్డెన్ ను ఆమె పరిశీలి ంచారు. పాఠశాల చుట్టూ ఉన్న ప్రహరీ ఎత్తు ఎక్కువ లేకపోవడం కొంత సమస్యగా మారుతోందని ఎత్తు పెంచి నిర్మింప చేస్తే సమస్య ఉండదని ప్రిన్సిపల్ కలెక్టర్ కు తెలిపారు. తర్వాత డైనింగ్ హాల్‌కు వెళ్ళి మెస్ రికార్డులను, మెనూ చార్ట్‌ను కలెక్టర్ పరిశీలించారు. మోను ను క్రమం తప్పకుండా అమలు చేయాలని ఆదేశించారు.

# దొడ్డి కొమురయ్య చూపిన స్ఫూర్తిని కొనసాగించాలి

**- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య**




**సంగారెడ్డి జులై 04 (జనం సాక్షి)**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య చూపిన స్ఫూర్తిని కొనసాగించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య అన్నారు. శుక్రవారం దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా పోతిరెడ్డి పల్లి చౌరస్తా సమీమలోవున్న దొడ్డి కొమురయ్య విగ్రహానికి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, ఎమ్మెల్సీ అంజిరెడ్డి లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా గ్రంధాలయ చైర్మన్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి జగదీష్ ,వెనుకబడిన తరగతుల కులసంఘం నాయకుల అధ్యక్షుడు మల్లికార్జున్ పాటిల్, పుష్ప నగేష్ యాదవ్, బీరయ్య యాదవ్ ప్రభు గౌడ్ అధికారులు, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన పంచముఖి వారాహి మాత నవరాత్రి ఉత్సవాలు

**- పూర్ణాహుతితో ముగింపు..తరలి వచ్చిన అశేష భక్తులు**

**- విశేష పూజలు యజ్ఞాలు అభిషేక కార్యక్రమాలు**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండలంలోని బిజ్వార్ గ్రామములోని అంబాత్రయ క్షేత్రంలో తొమ్మిది రోజులపాటు నిర్వహించిన పంచముఖి వారాహి మాత నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం పూర్ణాహుతి కార్యక్రమంతో ఘనంగా ముగిశాయి. అంబా త్రాయ క్షేత్ర వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరా శ్రీ స్వామి ఆధ్వర్యంలో, మొదటిసారి పంచముఖి వారాహి మాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ పూజలు యజ్ఞాలు అభిషేక కార్యక్రమాలు 18 మంది ఆచారుల చేత జపము, దర్పణం,18 వేల వారాహి మాత మూలమం త్రం అవనం కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ నవరాత్రులలో అమ్మవా రిని దర్శించుకున్న వారికి సర్వ శత్రు నివారణ సర్వ భాదలు నివారణ సర్వరోగ నివారణలతోపాటు సర్వసం పదలు కూడా సిద్ధిస్తాయని తెలిపారు. అంగరంగ వైభవం గా నిర్వహించిన కార్యక్రమానికి భక్తులు విశేషంగా తరలి వచ్చారు.





## పేట కలెక్టరేట్‌లో దొడ్డి కొమరయ్య వర్ధంతి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లో జిల్లా వెను కబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హాజరై కొమరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలం గాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ. వో. జయసుధ, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఉమాపతి, డీఈఅర్ఓ రషీద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికా రి జాన్ సుధాకర్,కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులు, బీసీ సంక్షేమ శాఖ కార్యా లయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్‌లో రైతులకు సహకారానికి యంత్రాంగం సన్నద్ధం కావాలి

- ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాబర్ట్



**వనపర్తి బ్యూరో జులై 04 జనంసాక్షి :** జిల్లాలో ఖరీఫ్ లో సాగుకు సమయం వచ్చేసిందని అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో రైతులకు సహకారానికి ప్రభుత్వ యంత్రాంగం సన్నద్ధం కావాలని ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాబర్ట్ కోరారు. శుక్రవారం శ్వేత నగర్ కటికనేని గోపాల్ రావు భవన్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈసారి తొలకరి వర్షాలు ముందే వచ్చాయని జూరాల నిండిందని, కేఎల్ఐ ఎత్తిపోతలకు నీరు అందించే శ్రీశైలం ప్రాజెక్టు నిండే స్థాయికి చేరిందన్నారు. కే ఎల్ ఐ, భీమా, జూరాల, రామన్ పాడు ప్రాజెక్టు నుంచి వనపర్తి జిల్లాలో సాగుకు పూర్తిస్థాయిలో నీటి విడుదల చేయలేదన్నారు. వనపర్తి కొల్లాపూర్ నియోజక వర్గాల్లో సుమారు లక్ష ఇరవై ఐదు వేల ఎకరాలకు సాగునీరు అందించే భీమా ఫెస్ టు ప్యాకేజ్ నెంబర్ 27 కాలువకు నీరు వదల లేదన్నారు. జూరాల ప్రాజెక్టు నాలుగు గేట్ల రోప్ తెగిపోయిందని ఇంతవరకు మరమ్మత్తులు మొదలు కాలేదు అన్నారు. జిల్లాలోఖరీఫ్ లో వరి వేరుశనగ ఆముదం కంది మొక్కజొన్న జొన్న పంటలు సాగు చేస్తారని విత్తనాలను ఎరువులను సిద్ధంగా ఉంచాలన్నారు. 35 శాతం మంది రైతులకు ఇంకా రుణమాఫీ చాలామందికి రైతు భరోసా నిధులు అందలేదన్నారు. రుణమాఫీ చేసి రైతు భరోసానిధులు వేయాలన్నారు. పంటలకు పెట్టుబడి ముఖ్యమని బ్యాంకుల ద్వారా రుణాలు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని కోరారు.రాష్ట్రంలో యూరియా కొరత ఉందని చెబుతున్నారని నిల్వలను సిద్ధం చేసుకోవాలన్నారు. నేతలు రమేష్, మోష, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## కొనిజేటి రోశయ్యకు ఘన నివాళి

- మండల తాహసిల్దార్ బి. అశోక్

**కొండాపూర్, జులై 4 (జనం సాక్షి)** మాజీ ముఖ్యమంత్రి కొనిజేటి రోశయ్య జయంతిని మొట్టమొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించారు. సందర్భంగా మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తాహసిల్దార్, సిబ్బంది పాల్గొన్నారు.



# మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి

- గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్
- గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో తనిఖీలు

**గద్వాల నడిగడ్డ,జులై 4 (జనం సాక్షి)** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరంగా కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. శుక్రవారం ఎర్రవల్లి మండలం బీచుపల్లి గ్రామంలోని తెలంగాణ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. పర్యటనలో భాగంగా కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులు, హాస్టల్ గదులు, మరుగు దొడ్లు తదితర సదుపాయాలను పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా మరుగుదొడ్లలో నీటి సరఫరా లేకపోవడం గమనించిన కలెక్టర్ వెంటనే మిషన్ భగీరథ అధికారులకు ఆదేశాలు జారీ చేసి,తక్షణంగా నీటి సరఫరా కల్పించాలని స్పష్టం చేశారు. హాస్టల్ గదులలో ఒక్క గదిలో ఎంతమంది విద్యార్థులు సౌకర్యవంతంగా ఉండగలరో,అందుకు అవసరమైన బెడ్స్ సంఖ్యను విద్యార్థుల వారీగా ప్రణాళిక రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థుల తరగతిలోకి వెళ్లి వారి అధ్యయన విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న మౌలిక సదుపాయాలు, వసతులు సంతృప్తికరంగా ఉన్నాయా అనే విషయాన్ని తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని, పదో తరగతిలో ఉన్నత ఫలితాలు సాధించాలని కలెక్టర్ ప్రోత్సహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎర్రవల్లి సమీపంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాల, ఐజా సందర్శించారు. ఇంటర్మీడియట్ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియను సమీక్షించారు. ఖాళీలు ఉన్న విషయాన్ని గుర్తించిన కలెక్టర్,ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, మూడవ కౌన్సిలింగ్ అనంతరం ఖాళీలన్నింటినీ భర్తీ చేయనున్నట్లు తెలిపారు. రెసిడెన్షియల్ బ్లాక్స్,



బాత్రూంలు, టాయిలెట్లు, ఇతర మౌలిక సదుపాయాలపై తనిఖీ చేశారు. విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఫోన్ సదుపాయం ఎలా వినియోగవుతున్నదీ స్వయంగా తనిఖీ చేశారు. ఈ ఫోన్ సదుపాయం ద్వారా విద్యార్థులు తల్లిదండ్రులతో నేరుగా మాట్లాడే అవకాశం పొందుతుండటం విద్యార్థుల భావోద్వేగ స్థిరత్వానికి ఎంతో తోడ్పడుతోందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమం పట్ల ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, మంచి ర్యాంకులు సాధించేందుకు పూర్తి మద్దతు అందించబడుతుం దని తెలిపారు. తదనంతరం గద్వాల మండలం వీరాపురం గ్రామంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్, జూనియర్ కళాశా లను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యా హ్న భోజన పథకం అమలును పరిశీలించారు. భోజనం మెనూ ప్రకారం అందుతున్నదా అని తనిఖీ చేసి,భోజనం నాణ్యతపై విద్యార్థుల అభిప్రా యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు భోజనం రుచిగా,బాగా ఉందని తెలియజేశారు. అదే విధంగా, అడ్మిషన్లకు సంబంధించిన వివరాలను సేకరించారు.తరగతి గదులు, బాత్రూం,తదితర వసతుల క్షేత్రస్థాయి పరిస్థితులను పూర్తిగా పరిశీలించారు. విద్యార్థుల తో నేరుగా మాట్లాడి వారి అవసరాలను తెలుసు కున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రభుత్వం అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకొని, అవస రమైన అన్ని మౌలిక వసతులను సమకూర్చే ందుకు నిరంతరం కృషి చేస్తోందన్నారు. చదువు నకు అనుకూలమైన వాతావరణం కల్పించడమే కాకుండా,హాస్టల్ వసతులు,శుద్ధమైన తాగునీరు, శుభ్రమైన టాయిలెట్లు, పౌష్టికాహారం,మెరుగైన బోధన పద్ధతులు, విద్యార్థులకు మానసిక ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాల్లో కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని వివరించారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి సారించి, క్రమశిక్షణతో, అంకితభావంతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, రామాంజనే యులు, రాజు,పాఠశాల సిబ్బంది,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మానవాళికి పచ్చని చెట్లే గురువులు



**జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్**

**పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత**

**జడ్చర్ల సిఐ కమలాకర్**

**జడ్చర్ల, జులై 4 (జనం సాక్షి):** మానవాళికి పచ్చని చెట్లు గురువులని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని గంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు అనంతప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో డిఇఓ ప్రవీణ్ కుమార్, పట్టణ సిఐ కమలాకర్ హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డిఇఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగు సామెత ప్రకారం తరువులే గురువులని, చెట్టు తమ జీవితాంతం ఇతరులకు మేలు చేసి, ఏమి ఆశించకుండనే ఫలాలను, ఇవ్వడంతో పాటు ఇతర అవసరాలకు ఉపయోగ పడతాయని, చెట్ల నుండి మనం నేర్చుకోవాల్సింది ఎంతో ఉందన్నారు. అందుకు ప్రతి విద్యార్థి మొక్కలను నాటి వాటిని కాపాడాలని సూచించారు. సిఐ కమలాకర్ మాట్లాడుతూ వాతావరణ సమతుల్యత కోసం, నేటి, భావితరాల మనుగడ కోసం మొక్కల పెంపకం అత్యంత ఆవశ్యకమని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు అనంతప్ప మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే చెట్లను కాపాడడం, కాలుష్యం నుండి ప్రకృతిని కాపాడడం తమ బాధ్యతగా భావించాలని తెలిపారు. సీఎంఓ బాలు యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే ప్రకృతిని కాపాడడం నేర్చుకోవాలని, చెట్లను నాటి కాపాడాలని అన్నారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమా నికి రూ.10 వేల విలువ గల చెట్లను ఇప్పించిన గ్రామానికి చెందిన కేశవులను ఘనంగా సన్మానిం చారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కులము,ఆదాయం సర్టిఫికెట్లు మీ సేవ ద్వారానే తీసుకోవాలి

**మల్దకల్ జులై 4 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని ఇంటర్నెట్ కేంద్రాలలో ఇష్టారాజ్యంగా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్చార్జి తహసిల్దార్ రూప్నీ రాణి అన్నారు. శుక్రవారం మల్దకల్ గ్రామంలోని కార్యాలయానికి ఎదురుగా ఉన్న ఇంటర్నెట్ సెంటరను తహసిల్దార్‌ఎస్ రూప్నీరాణి తనిఖీ చేశారు. నెట్ సెంటర్ నిర్వాహకులకు మీ షాప్‌లో మీ సేవకు సంబంధించినటువంటి లాగిన్లను ఓపెన్ చేసిన కుల ధ్రువ పత్రము, ఆదాయ ధ్రువ పత్రములు జారీ చేసినట్లయితే మీ పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మీసేవ నందు కుల,ఆదాయ ధ్రువ పత్రములు అన్ని సర్టిఫికెట్లు దరఖాస్తులు కూడా మీ సేవ ద్వారా మాత్రమే చేసుకోవాలని ప్రజలకు తెలియజేశారు. ఇంకొకసారి ఇలాంటి ఫిర్యాదులు వస్తే మీసేవ ఇంటర్నెట్ కేంద్రాలపై లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు.



# వయోజనుల విద్యకు ఉల్లాస్

### ఎంఈఓ మంజులా దేవి

**జడ్చర్ల, జూలై 4 (జనం సాక్షి):**
గ్రామాల్లో నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాసులుగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేకంగా ఉల్లాస్ (అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ అన్ ఇన్ సొసైటీ) పథకాన్ని అమల్లోకి తెచ్చిందని జడ్చర్ల మండల విద్యాధికారిని మంజులా దేవి తెలిపారు. శుక్రవారం కావేరమ్మపేట రోడ్డులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రాథమిక, ప్రాథమి కోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఉల్లాస్ అడల్ట్ ఎడ్యుకేషన్ కార్యక్రమంపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో ప్రతి పాఠశాలల నుండి ఒక ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మంజులా దేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉల్లాస్ అడల్ట్ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని అన్ని గ్రామ పంచాయతీలలో విద్యాశాఖ, సెర్ప్, పేదరిక నిర్మూలన సంస్థ ఉమ్మడి సహకారంతో నిర్వహిస్తున్నారని, సామాజిక సాధికారత లో భాగంగా ఉల్లాస కార్యక్రమం ద్వారా చదువురాని వారందరికీ చదవడం, రాయడం నేర్పించడమే పథకం ప్రధాన లక్ష్యమని, మహిళా సంఘాల్లో ఉన్న సభ్యుల్లో ఉన్న మహిళలందరికీ చదవడం, రాయడం నేర్పించాలని ఉల్లాస్ పథకం ముఖ్య ఉద్దేశమని, వయోజన మహిళలకు చదవడం రాయడం నిర్మించడమే కాకుండా మధ్యలో బడి మానేసిన వారిని సైతం గుర్తించి వారిని నేరుగా ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి చదివించి, ఆసక్తి ఉన్నవారికి ఓపెన్ డిగ్రీ చదివించాలన్నారు. వాలంటీర్ల ద్వారా విద్యను అందించడం జరుగుతుందని, ఇందుకోసం ఉల్లాస్ యాప్



రూపకల్పన చేయబడిందని, యాప్ ని వినియోగించే క్రమంలో వాలంటీర్లకు ఏదైనా సందేహాలు ఉంటే గ్రామంలోని ఉపాధ్యాయులు వారికి సహకరించాలని సూచించారు. 100 శాతం అక్షరాస్యత లక్ష్యంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం డి.ఆర్.పి శేష సేనా రెడ్డి ఉల్లాస్ ప్రోగ్రాంపై ఉపాధ్యాయులకు శిక్షణను ఇచ్చారు. కార్యక్రమంలో మోప్మా అధికారులు, పాఠశాలల ఉపాధ్యాయులు సి.ఆర్.పి లు తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన బేడ బుడగ యూత్ అధ్యక్షుడు



**గద్వాల నడిగడ్డ, జులై 4 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్‌గా పనిచేస్తూ జిల్లా అడిషనల్ కలెక్టర్ వి.లక్ష్మీనారాయణకి గ్రేడ్ వన్ ప్రమోషన్ వచ్చిన సందర్భంగా బేడ బుడగ జంగాల టౌన్ యూత్ అధ్యక్షుడు విభూతి బాల రంగడు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## త్వరలో ఎద్దులగూడెం పాఠశాల పునః ప్రారంభం

**మల్దకల్ జులై 4 (జనంసాక్షి)**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మల్దకల్ మండలములో గత రెండు సంవత్సరములుగా మూత పడిన ఎద్దుల గూడెంప్రాథమిక పాఠశాలను తిరిగి ఈ సంవత్సరము ప్రారంభించుటకు చర్యలు చేపట్టారు. ఇందుకు సంబంధించి మండల విద్యాధికారి సురేష్, సిఆర్పి పరమన్న, కంప్యూటర్ ఆపరేటర్ విజయ్‌లు ఎద్దులగూడెం సందర్శించి విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడారు. విద్యార్థుల తల్లి తండ్రులు కూడా వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించడానికి సుముఖత వ్యక్త పరిచారు. కావున త్వరలోనే ఎద్దులగూడెం పాఠశాలకు ప్రభుత్వ ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్ పంపించి పాఠశాలను పునర్ ప్రారంభం చేస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి తెలిపారు.



## ఓటమి భయంతోనే మున్సిపల్ ఎన్నికల వాయిదా

### మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్



**వనపర్తి,జూలై04 (జనంసాక్షి):**
ప్రజా సంక్షేమాన్ని తుంగలో తొక్కిన రేవంత్ రెడ్డి సర్కార్ ఓటమి భయంతోనే మున్సిపాలిటీల ఎన్నికలను నిర్వహించడం లేదని తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్, బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ విమర్శించారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు బీఆర్ఎస్ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్ ఆధ్వర్యములో శుక్రవారం స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 17వార్డులో ఆ పార్టీ శ్రేణులు పర్యటించి ప్రజలతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించారు. ప్రజలలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలు సుకొని సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేశారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వ అసమర్థత వల్ల ప్రత్యేకాధికారుల పాలన పడకేసిందని దుయ్యబట్టారు. ప్రజల తరుపున పోరాడేది బి.ఆర్.ఎస్ అని, అందుకే రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో మాజీ కౌన్సిలర్స్ నందిమల్ల అశోక్, బండారు కృష్ణ, ఉంగ్లం తిరుమల్ ,నాగన్న యాదవ్,గులాం ఖాదర్ ఖాన్, ఇమ్రాన్, స్టార్. రహీమ్, రమేష్ నాయక్,బీఆర్ఎస్ నాయకులు జోహెబ్ హుస్సేన్, బీచ్చుపల్లి యాదవ్, నందిమల్ల రమేష్,డాక్టర్ డ్యానియల్,నీలస్వామి,మురళీ సాగర్, ఏ.కె.పాషా, ఖాదర్,బెంగాలీ రఘు,గోకం.శివ, అనపటి రాము,తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగసభకు భారీగా బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు



**మహమ్మదాబాద్ జులై 4 (జనంసాక్షి) :**
కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తలతో ఎల్ బి.స్టేడియంలో జరగబోయే సభకు గాదిర్యాల్ నంచర్ల మోకర్లబాద్ జుల్లపల్లి మంగంపేట్ మహమ్మదాబాద్ వివిధ గ్రామాలనుంచి సభను విజయంచేసేందుకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు గ్రామాలలో స్థానిక ఎన్నికలు జరగబోయే తరణంతో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కార్యకర్తలు సీనియర్ నాయకులతో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో పార్టీ నాయకులతో కలిసి సభలో సమావేశం కానన్నారు. మండల అధ్యక్షుడు కేఎం,నారాయణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. రాఘవేందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ శాంతిబాయి,జి లక్ష్మి కాంత్ రెడ్డి, ముకుందం,విష్ణువర్ధన్ రెడ్డి,ఎం.గోపాల్ రెడ్డి,కేశవులు,బాల్ రాజ్, బాలకృష్ణయ్య,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.





## నేరాల నియంత్రణలో భాగంగా విస్తృతంగా తనిఖీలు

### - రూరల్ ఎస్సై సిహెచ్ శ్రీకాంత్

**గద్వాల నడిగడ్డ, జులై 4 (జనం సాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలను నియంత్రించేందుకు విస్తృతంగా వాహనాలు తనిఖీ చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ సిహెచ్ శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళల్లో పాటు నేరాల నియం త్రణలో భాగంగా వాహనాలు ను విస్తృతంగా తనిఖీలు చేస్తున్నామని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పంపుతున్నామని ఎస్సై అన్నారు. వాహనాల తనిఖీలలో భాగంగా రూరల్ ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ తో పాటు ఏఎస్ఐ వెంకటేశ్వర్ రెడ్డి, కానిస్టేబుల్ శ్రీను సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి, రోశయ్య జయంతి వేడుకలు



**మల్దకల్, జూలై 4 (జనం సాక్షి):**
మల్దకల్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం దొడ్డి కొమురయ్య వర్ధంతి, మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని ఘనంగా జరుపుకున్నారు. వారి చిత్రపటాలకు ఇన్చార్జి తాసిల్దార్ ఝాన్సీ రాణి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన తెలంగాణ రైతన్న సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ ముఖ్యమంత్రి రోశయ్య తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సేవలు చేసి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిడెంట్ పెద్ద నరసన్న, సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాష్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ కరీం, ఆర్ఐ మహేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి'

**చిన్నశంకరంపేట జులై 04(జనం సాక్షి)**
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు శుక్రవారం మండలంలోని ఆయా పాఠశాలలోని ఉపాధ్యాయ సభ్యత్వం నమోదు చేయించడం జరిగిందని మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీహరి, మహేష్ తెలిపారు. ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీహరి మహేష్ జిల్లా బాధ్యులు ఆంజనేయులు శ్రీకాంత్ రెడ్డి,ప్రమోద్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.





# రెవెన్యూ అటవీ శాఖ హద్దులు నిర్ణయించండి

**- తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి**

**తూప్రాన్, జులై 4 (జనం సాక్షి):** అటవీ శాఖ రెవెన్యూ శాఖ మధ్యనే ఉన్న వివాదాస్పద భూములను వెంటనే హద్దులు నిర్ణయించి పరిష్కరించాలని తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి అధికారులను ఆదేశించారు. రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో తూప్రాన్ డివిజన్లో ఉన్న తహసిల్దార్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు మండల సర్వేలు ఫారెస్ట్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు శాఖల మధ్య విభాజకతంగా ఉన్న భూములను సర్వే చేసి అవసరమైతే జాయింట్ సర్వే నిర్వహించి విభాగం లేని భూములుగా చేయాలని చెప్పారు. ఈ సమావేశం లో తూప్రాన్ డివిజన్‌లో ఉన్న మండల తహసీల్దార్‌లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, మండల సర్వేయర్లు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌లు హాజరయ్యారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి

**- మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్**

**సదాశివపేట జూలై 4 (జనం సాక్షి)** వార్డు ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతాగోపాల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 16వ వార్డు గొల్లకేరిలో మున్సిపల్ జనరల్ ఫండ్ ద్వారా 1,60,000 రూపాయలతో బోర్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వై చర్మ సిద్ధ గోపాల్ మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చడానికి, ప్రజల కోరిక మేరకు బోరు వహించడం జరుగుతుందని అన్నారు. బోరు వేయడంతో వార్డులో కొంతమంది నీటి సమస్య కొరత తీరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు విద్యాసాగర్ రెడ్డి, ఇంద్రమోహన్ గౌడ్, ప్రకాష్ చౌదరి, ఆకుల శివ, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, మున్సిపల్ ఏఈ రాజేష్, బిఆర్ఎస్ నాయకులు కొత్తగూళ్ల కృష్ణ, మోబిన్, నసీర్ ,సమీ, ఖాజా, నాగుల విజయ్, బరాడి శివ, సున్నం కిరణ్ వార్డు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపై సన్నాహాక సమావేశం

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్ల పై శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధ్యక్షతన సన్నాహాక సమావేశం జరిగింది. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచి ఎన్నికలు ఎప్పుడూ వచ్చినా ఎన్నికల నిర్వహణకు అంతా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. సమావేశంలో జెడ్పీ సీఈవో శైలేష్ కుమార్ జిల్లాలో మొత్తం 13 జెడ్పీటీసీ లు, 136 ఎంపీటీసీ స్థానాల ఎన్నికల నిర్వహణకు దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ సిబ్బంది, సమస్యాత్మక కేంద్రాలు గుర్తించడం జరిగిందని తెలిపారు. గతంలో 140 ఎంపీటీసీ స్థానాలు ఉండగా మద్దూరు మున్సిపాలిటీ కావడంతో ఆ స్థానాలు 136కు తగ్గాయని చెప్పారు. అలాగే గత సర్పంచి ఎన్నికలలో జిల్లాలో మొత్తం 280 గ్రామ పంచాయతీలు ఉండగా ప్రస్తుతం మద్దూరు మున్సిపాలిటీగా ఏర్పడంతో వాటి సంఖ్య 136 కు తగ్గిందని డీపీవో సుధాకర్ రెడ్డి తెలిపారు. సమావేశంలో ఎన్నికల ట్రైనర్ పవర్ పాయింట్ ప్రజెంటెన్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలు, నామినేషన్ల ప్రక్రియ, పరిశీలన, ఉపసంహరణ తదితర అంశాల గురించి క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా..ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను ఇప్పటి నుంచే సిద్ధం చేసుకుని ఉండాలని సూచించారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని శ్రీ దత్త బృందావన్ కళాశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ, రిసెప్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వార్, డీఆర్డీఓ మొగులప్ప, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాని పరామర్శించిన మోతిలాల్ నాయక్



**వెల్దండ జూలై 4 (జనంసాక్షి) :** మండల పరిధిలోని పల్లు తాండకు చెందిన సభావత్ రాజు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎం.మోతీలాల్ నాయక్ శుక్రవారం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదేవిధంగా మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాధితుడి తండ్రి భీర్సింగ్‌కు రూ.5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భక్యా నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ నాయకులు లాల్ నాయక్,చంద్య నాయక్, గెమ్య నాయక్,మల్లేష్,సాయి కుమార్, మోహన్, బిక్కు,కీమ్యా తదితరులు పాల్గొన్నారు.

# అప్పక్ పల్లి ఉప విద్యుత్ కేంద్రంలో ఎస్ఈ తనిఖీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** నారాయణపేట మండలం అప్పక్ పల్లిలో ఉన్న 132. కె.వి., 33/11 కె.వి. ఉప విద్యుత్ కేంద్రాలను శుక్రవారం స్థానిక ఎస్.ఈ. వెంకటరమణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వర్షాకాలంలో కురుస్తున్న వర్షాలకు రైతులకు సరఫరా అవుతున్న త్రీ ఫేజ్ విద్యుత్ ఏవిధంగా ఇస్తున్నారని ఉప విద్యుత్ కేంద్రంలో ఉన్న సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ రంగానికి ఏలాంటి అంతరాయం లేకుండా నిర్ణిత సమయానుసారం విద్యుత్ సరఫరా చేయాలని ఎస్.ఈ. వెంకటరమణ సూచించారు. వ్యవసాయ రంగానికి నూతనంగా అమర్చిన విద్యుత్ నియంత్రిక పనులను ఎస్.ఈ. వెంకటరమణ సంధర్శించారు. అలాగే ఇటీవల 33.కె.వి. ట్రికటింగ్ చేసిన పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన వెంబడి ఏడిఈ శ్రీనివాస్, రూరల్ ఏఈ. సాయినాథ్ రెడ్డి, ఎల్.ఐ. జీ.రవీంద్రాచారీ, దేవణ్ణ, ఏ.ఎల్.ఎమ్. శ్రీకాంత్‌లు ఉన్నారు.

# కాంగ్రెస్ సమ్మేళన సభకు తరలిన పార్టీ శ్రేణులు

**వెల్దండ జులై 4 (జనంసాక్షి) :** హైదరబాదులో ని ఎల్బీనగర్ స్టేడియంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామ అధ్యక్షుల సమ్మేళన సభకు వెల్దండ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దిశా కమిటీ సభ్యులు ఎం మోతిలాల్ నాయక్,సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్,మాజీ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి, పర్వత్ రెడ్డి ఎండి రషీద్,కొయ్యల పుల్లయ్య, ఎర్ర శ్రీను ముదిరాజ్, ముదిగొండ రమేష్,తక్కల్లపల్లి శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# ప్రజల హామీలు నెరవేర్చే వరకు పోరాడుతాం

**- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాలరాజు**

**రేవల్లి, జూలై 04 (జనంసాక్షి)** కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చింది, కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు, వచ్చేదీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అని మండల పార్టీ అధ్యక్షులు బాలరాజు అన్నారు. శుక్రవారం గోపాలపేట మండలం బుద్ధారం గ్రామంలో వీధుల్లో తిరిగి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బాలరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్ కష్టాలు, కాలిపోయిన మోటార్లు, ఇన్ వైటర్ల కాలం వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో పరిపాలన మొద్దు నిద్రలో ఉందన్నారు. కొత్త ప్రభుత్వం ఇప్పటివరకు గ్రామ పంచాయతీలకు ఒక రూపాయి నిధులు కూడా మంజూరు చేయలేదన్నారు. పంచాయతీ సెక్రటరీలు, స్పెషల్ ఆఫీసర్లు తమ సొంత డబ్బులతో గత ఆరు నెలలుగా పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. ఇప్పుడు వారు కూడా చేతులెత్తేయడంతో కొన్ని గ్రామాల్లో చెత్త సేకరణ, పారిశుధ్యం నిలిచి పోయిందన్నారు. కాంగ్రెస్ కు ఓటు వేసిన పాపాన ఆత్మహత్య శరణ్యం అనే దుస్థితిలో రైతులు ఉన్నారన్నారని వారు అన్నారు. మోసపూరిత హామీలతో పేద ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్? పార్టీకి ప్రజలు బుద్ధి చేప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాలరాజు, రైతు సమితి అధ్యక్షులు తిరుపతయ్య, వైస్ ఎంపీపీ శేఖర్, సింగిల్ విండో డైరెక్టర్ నారాయణ రావు, మాజీ సర్పంచ్ లు శ్రీను, శేఖర్, వెంకటయ్య, బిళ్ళకంటి రాజు, నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు శ్రావణ్ కుమార్, వడ్డెమాన్ రవి, మన్నెం నాయక్, కాశినాథ్, మన్సూర్, మూర్తి, గాజుల శ్రీను, ఎద్దుల గోపాల్, జహంగీర్, సురేష్ నాయక్, నరేష్ నాయక్, మహేందర్, కృష్ణారావు, శేఖర్, రవి, ఓంకార్,హర్యా నాయక్, రాందాస్ నాయక్, పుల్యా నాయక్, కుర్మయ్య, హన్మంత్, లక్ష్మయ్య, సహదేవుడు, నారాయణ, రాచాల శ్రీను, సోడె వెంకటయ్య, కృష్ణయ్య, విజయ్ గౌడ్, తిరుపతయ్య, గోపాల్ రావు, మల్లెల రాజు, రాజు నాయక్, నాగరాజు గౌడ్, మాసయ్య, వెంకట స్వామి పాల్గొన్నారు.



సమరభేరి బహిరంగ సభకు

# భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు







**సదాశివపేట జూలై 4(జనం సాక్షి)**
తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక న్యాయ సమర భేరి బహిరంగ సభకు శుక్రవారం సదాశివపేట మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి వాహనాల ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం రామ్ రెడ్డి మాట్లాడుతూ జై బాపు, జై భీమ్, జై సమ్ మీద స్ఫూర్తితో నిర్వహిస్తున్న కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి బహిరంగ సభకు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిల ఆధ్వర్యంలో సదాశివపేట మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు తరలి వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు పట్లూరి నాగరాజ్ గౌడ్, గుండు రవి, లక్ష్మీ ప్రసన్న శంకర్ గౌడ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్, పార్టీ నాయకులు తరలి వెళ్లారు.

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో**

**కొల్చారం, జులై 4 (జనం సాక్షి):** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో నిర్వహించే సభకు మండలంలోని వివిధ హోదాలో ఉన్న గ్రామస్థాయి నాయకులు తరలి వెళ్లారు. మండల ఉపాధ్యక్షులు గోవర్ధన్, మధుసూదన్ రెడ్డి, అశోక్, మాజీ సర్పంచ్ లు మాదవి శ్రీశైలం, శ్రీనివాస్,వడ్ల లక్ష్మి పతి, జనార్దన్ రెడ్డి, పహాడ్,ఆగం గౌడ్, కుమార్ గౌడ్, సాలే లక్ష్మయ్య, బండి మల్లేశం,తదితరులు తరలి వెళ్లారు.





**హైదరాబాద్ తరలిన కాంగ్రెస్ నాయకులు**

**అల్లాదుర్గం జూలై 4 (జనంసాక్షి)**
హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో నిర్వహిస్తున్న గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళన కార్యక్రమానికి అల్లాదుర్గం మండలం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మీయ సమ్మేళన సభలో పాల్గొనడానికి తరలి వెళ్లారు.

**బహిరంగ సభకు తరలి వెళ్ళిన కాంగ్రెస్ శ్రేణులు**

**కొండాపూర్ జూలై 4,(జనం సాక్షి)**
కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు సంగారెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు ఆధ్వర్యంలో కొండాపూర్ మండల కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో కార్గేసభకు తరలి వెళ్లారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు, సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్, కొండాపూర్ మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీనర్సింలు, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు సునీల్, పేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రశాంత్ గౌడ్, మల్కాపూర్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్,వెంకటేశం గౌడ్, కిషన్ నాయక్, సుభాన్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అశోక్, తొగర్ పల్లి మాజీ సర్పంచ్ మంజుల ప్రభాకర్, అనిల్, గోపాల్ వెళ్లారు.

# గతంలో మంజూరైన పనులకే మళ్లీ శంకుస్థాపనలు

**- మెదక్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి**




**మెదక్, జూలై 4 (జనం సాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు అవుతున్న అభివృద్ధిలో మాత్రం శూన్యం అని, గడిచిన 19 నెలలలో పాత పనులకు కొబ్బరి కాయలు కొట్టడం తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదని మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రామాయంపేట పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రామాయంపేట పద్మ దేవేందర్ రెడ్డి, మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ పల్లె. జితేందర్ గౌడ్, వైస్ చైర్మన్ పుట్టి. విజయలక్ష్మి, పార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రామాయంపేటలో శంకుస్థాపన చేసిన పనులను గతంలో మేము ఆ ముందుగానే శంకుస్థాపన చేశామని మళ్లీ ఆ పనులన్నీ కొత్తగా శంకుస్థాపన చేశారని అన్నారు. బిఆర్ఎస్ అభివృద్ధి చేసింది ఏమీ లేదని అన్న మైనంపల్లి రోహిత్ రామాయం పేట, మెదక్ నిర్మించిన డబల్ బెడ్ రూమ్‌లను మీరు తిరుగుతున్న రోడ్లను,ఎస్పీ, కలెక్టర్ కార్యాలయాలను చూడండి తెలుస్తుందన్నారు. ఈ సమావేశంలో రామాయం పేట మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ వైస్ చైర్మన్‌లు పల్లె జితేందర్ గౌడ్, పుట్టి విజయలక్ష్మి, పిఎసిఎస్ చైర్మన్ భాదే చంద్రం, నాయకులు పుట్టి యాదగిరి సుధాకర్ రెడ్డి, పోచమ్మల ఐలయ్య, అహ్మద్, కృష్ణ గౌడ్, అశోద్దీన్, భూమ మల్లేశం,కాత్రియాలు రాజు సెట్, సుభాష్ రాథోడ్ శ్యామ్,ఉమామహేశ్వర్, యువ నాయకులు శ్రీకాంత్ సాగర్, రంజిత్ గౌడ్,పోల్కం నాగార్జున, నీల రాజు, శ్రావణ్ గౌడ్, బబ్లు శ్రీకాంత్ , మల్యా రం బిక్షపతి, చాకలి పోశయ్య, చింతల నరేష్, పాతూరి సాయికుమార్, ఓద్ది స్వామి, తదితరులు పాల్గొన్నారు.




## మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

**అల్లాదుర్గం జూలై 4 (జనం సాక్షి)**
మాదకద్రవ్యాలను వాడడం వల్ల జరిగే అనర్థాలపై శుక్రవారం మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో స్థానిక ఎస్సై శంకర్, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంక రాజేశ్వర్ లు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో సైబర్ నేరాల కు చాలామంది గురవుతున్నారని, దీనిపట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని సూచించారు, విద్యార్థులు స్మార్ట్ ఫోన్లను మంచి కోసమే వినియోగించాలని కోరారు. విద్యార్థి దశ నుండి డ్రగ్స్ పై నియంత్రణ ఉండాలని, మత్తు పదార్థాలు వాడటం వల్ల జరిగే అనర్థాలు తెలుసుకొని, వీటిని పారద్రోలేందుకు తన వంతు కృషి చేయాలని, మంచి మార్గంలో నడవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ హెచ్ఎం స్రవంతి, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ కార్యదర్శి రమేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు




**అల్లాదుర్గం, జూలై 4 (జనంసాక్షి) :** ఆయిల్‌పామ్ పంట సాగుతో రైతులకు అధిక లాభాలు వస్తాయని లీవ్ పామ్ కంపెనీ టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్ వైయస్ రంగనాయకులు సూచించారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలో రైతులతో అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఒకసారి పంట వేయడం వల్ల దీర్ఘకాలికంగా లాభాలు వచ్చే ఆస్కారం ఉందని, కోతులు పందుల బెడద ఈ పంటకు ఉండదని పేర్కొన్నారు. మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటలు సాగు చేసుకుని తర్వాత మూడు సంవత్సరాలు నుండి 30 సంవత్సరాల వరకు ప్రతి 20 రోజులకు ఈ పంటతో ఆదాయం వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లీవ్ ఫామ్ కంపెనీ అసిస్టెంట్ మేనేజర్ జాన్సన్, ఏఈఓ నవీన్ కుమార్ తదితరులున్నారు.

## పాటల పల్లకీకి తరలి రావాలి

**పాపన్నపేట,జూలై 04 (జనంసాక్షి):**
ఈనెల 13న మెదక్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్‌లో నిర్వహించే 12 గంటల పాటల పల్లకీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాపన్నపేట మండల ఉద్యమ కళాకారులు వడ్ల సాయిబాబా కోరారు. శుక్రవారం పాపన్నపేటలో వారు మాట్లాడారు. టీపీసీసీ సాంస్కృతిక శాఖ అధ్యక్షుడు చక్రాల రఘు,సలహాదారు కిషోర్‌ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. పెద్ద ఎత్తున కళాకారులు,కవులు,రచయితలు తరలిరావాని నీరుడి సాయిలు,ప్రేమ్ కుమార్,పాపయ్య,భిక్షపతి,సాయిలు పిలుపునిచ్చారు.

## హుస్సేన్ నగర్‌లో ఘనంగా మొహరం వేడుక

**న్యాల్ కల్, జూలై 4 (జనం సాక్షి) :**
మండలంలోని హుస్సేన్ నగర్ గ్రామంలో మొహరం పర్వదినం వేడుకను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం కుల, మతాల కతీతంగా గ్రామానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొదటిరోజు మొహరం ఉత్సవ వేడుకను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పీరీలను అందంగా అలంకరించి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు చేస్తూ ఆట, పాటలతో సందడి చేశారు. ఉత్సవ వేడుకలో ఉత్సవ నిర్వాహక భక్తులు, గ్రామానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## గంజాయి పట్టివేత

**సంగారెడ్డి జులై 04 (జనం సాక్షి) :**
అక్రమంగా తరలిస్తున్న ఎండు గంజాయిని ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని కంకోల్ టోల్ ప్లాజా వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆర్టీసీ బస్సులో ఎండు గంజాయి సరఫరా చేస్తున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన వకీల్ యాదవ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద 765 గ్రాముల ఎండు గంజాయి, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి నవీన్ చంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా గంజాయి, మాదక ద్రవ్యాలు సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దాడి చేసిన వారిలో డిస్ట్రిక్ టాస్క్ ఫోర్స్, స్టేషన్ టీం సీఐ శంకర్,ఎస్సైలు హనుమంతు, అనుదీప్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులు

**- బిఆర్ఎస్ యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి**



**కొల్చారం, జులై 4 (జనం సాక్షి):**ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి సహకారంతో కొల్చారం మండలం పైతర గ్రామానికి చెందిన పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసినట్లు బిఆర్ఎస్ యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి తెలిపారు. పైతర గ్రామానికి చెందిన బండల్ల అంజయ్యకు సిఎంఆర్ఎఫ్‌ని చెక్కు అరవై వేల రూపాయలు, కుసంగి బిక్షపతి ఎద్దు విద్యుత్ షాక్‌తో మరణించినందున 40 వేల రూపాయల చెక్కును శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పైతర గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచులు సంతోష ఎల్లేశం, మురళి గౌడ్ మాజీ ఎంపిటిసి ఆదం ఎల్లయ్య, టిఆర్ఎస్ పార్టీ నాయకులు షాదుల్లా, సుధాకర్, రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం అందరి బాధ్యత : ఎంపీడీవో

**నిజాంపేట్ జులై 4(జనం సాక్షి) :**

మొక్కలు నాటడం అందరి బాధ్యత అని నిజాంపేట్ ఎంపీడీవో సంగ్రామ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హరితహార కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని సంరక్షించుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. హరితహారం కార్యక్రమం విజయవంతం చేయాలని పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరు కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంధ్యారాణి, డాక్టర్ పరని, సుధారాణి, సుజాత,కిరణ్, జబర్, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో రోశయ్య జయంతి

**సంగారెడ్డి జులై 4 (జనం సాక్షి)**
కంది ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం కొణిజేటి రోశయ్య జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ప్రభుత్వం మొదటిసారిగా అధికారికంగా రోశయ్య జన్మదిన వేడుకలు నిర్వహించాలని ఆదేశాలు ఇవ్వగా కంది ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వర్తించాలి

**- నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి**

**కొల్చారం, జులై 4 (జనం సాక్షి):**
ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వహించడానికే బిఎల్ఒలకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి సూచించారు. 3 నుండి 17వరకు నిర్దేశించిన షెడ్యూల్ మేరకు శిక్షణ కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం మండల కేంద్రమైన కొల్చారంలోని రైతు వేదికలో బిఎల్ఓలకు బూత్ స్థాయి అధికారులైన పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, వీ.ఆర్.ఎలకు అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్ (ఏఎల్ఎంటి) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి నర్సాపూర్ ఆర్ డి ఓ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వహించాలని, నిష్పాక్షపాతంగా పోలింగ్ జరిగేలా చూడాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో



పనిచేయాలని సూచించారు. డోర్ టు డోర్ వెరిఫికేషన్, ఫారం 6 ద్వారా ఓట్ల నమోదు గురించి వివరించారు. 3 నుండి 17వరకు నిర్దేశించిన షెడ్యూల్ మేరకు శిక్షణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసచారి, డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్, ఆర్ఐ ప్రభాకర్, జూనియర్ అసిస్టెంట్ నాగరాజ్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## అంబెడ్కర్ అభయహస్తంను వెంటనే అమలు చేయాలి

**- కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి. అశోక్**



**నారాయణఖేడ్ జూలై 4 (జనం సాక్షి) :** నారాయణ ఖేడ్‌లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్)ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి.అశోక్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత కుటుంబాలకు అంబేద్కర్ అభయ హస్తం ద్వారా 12 లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చిందని ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాల అవుతున్న అమలు చేయడం లేదని అన్నారు. రాజీవ్ యువ వికాసం ద్వారా 50 వేల నుంచి నాలుగు లక్షల వరకు బ్యాంకు ద్వారా సబ్సిడీతో రుణాలు మంజూరు చేస్తామని దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని జూన్ రెండో తేదీ నుంచి అమలు చేస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదని వెంటనేఅర్హులైన వారందరికీ రాజీవ్ యువ వికాసం డబ్బులు విడుదల చేయాలని కోరారు. అర్హులందరికీ 4 లక్షల వరకు ఒకే దఫాలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 10న సంగారెడ్డి పట్టణంలో సంఘం ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు సామాజిక న్యాయానికి ఎదురవుతున్న సవాలు అనే అంశంపై సెమినార్ నిర్వహిస్తున్నామని పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొతారి నర్సింలు సంతోష్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శిఎస్ గణపతి. అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు బి. కన్సీరాం. సిఐటియు జిల్లా నాయకులు రమేష్ ,అంబేద్కర్ పూలే సేవా సమితి డివిజన్ అధ్యక్షులు ఎస్. నరసింహులు, శివనంద్, కెవిపిఎస్ మండల బాధితులు అరుణ్, మోహన్ ,విజయ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## రైతు గుర్తింపు కార్డు కోసం పత్రాలు ఇవ్వండి

**శివ్వంపేట జూలై 4 జనంసాక్షి :**
మండల రైతులు అందరు వ్యవసాయ శాఖ ద్వారా ప్రత్యేక గుర్తింపు సంఖ్య పొందాలని మండల వ్యవసాయ శాఖ అధికారి లావణ్య విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆమె మండల పరిధిలోని చిన్నగొట్టి ముక్ల లో రైతులతో సమావేశామై గుర్తింపు కార్డు యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాల్లో ఇది ఎంతో ముఖ్యమని, పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్, ఫోన్ నంబర్ లాంటి వివరాలను సంబంధిత గ్రామాల వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు అందజేయాలని ఆమె సూచించారు. తద్వారా రైతులకు 11 అంకేల సంఖ్యగల గుర్తింపును పొందవచ్చునని లావణ్య తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఏఈఓ వినీత, మాజీ సర్పంచ్ బాలమణి నరేందర్, మాజీ ఎంపిటిసి నర్సింగరావు ఉన్నారు.

# తెలంగాణ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

**జోగిపేట, జులై 4 (జనం సాక్షి) :** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని జోగిపేట మున్సిపల్ పట్టణ కురుమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గొర్లకాడి మల్లేశం, మాసగొని మల్లేషంలు అన్నారు. దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం జోగిపేట మున్సిపల్ పట్టణంలోని స్థానిక క్లాక్ టవర్ వద్ద కురుమ సంఘం సభ్యులు దొడ్డి కొమరయ్య వర్ధంతి వేడుకలను నిర్వహించారు. దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ రజాకార్ల ఆగడాలను అడ్డుకుని తెలంగాణ పౌరుషాన్ని చూపిన ఘనత దొడ్డి కొమురయ్యకే దక్కుతుందని కొనియాడారు. ఆయన చేసిన పోరాటాన్ని నిజాంపాలనలో దొరల దురగాతాలతో విసిగిపోయిన ప్రజల తరపున పోరాడిన రైతంగా సాయుధ తొలి అమరుడు దొడ్డి కొమరయ్యను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నాటి తెలంగాణ ఉద్యమకారులు గ్రామాలలో రజాకార్ల ఆగడాలను అడ్డుకున్నారని గుర్తు చేశారు. యూత్ పట్టణ కురుమ సంఘం అధ్యక్షులు బీర్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ నేటి యువత కొమురయ్య ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. యూత్ ప్రధాన కార్యదర్శి కదాల కృష్ణ, కోశాధికారి ఊస జోగినాథ్, కురుమ సంఘం సభ్యులు కడాల రాములు, ఆంజనేయులు, శ్రీశైలం, మాసగొని లక్ష్మణ్, మల్లేశం, సదాశివుడు, జి.లక్ష్మణ్, కె.మల్లేశం, ఆనంద్, బి. మల్లేశం, శివ, వెంకటేశం పాల్గొన్నారు.



## కొమురయ్య వర్ధంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్

**మెదక్, జూలై 4 (జనం సాక్షి ):**

బీసీ సామాజిక ఉద్యమ నాయకుడు దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని తెలిపారు. నిజాం నిరంకుశ పాలన నుంచి ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు తన ప్రాణాలు ఫణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని, ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. దొడ్డి కొమురయ్య బహుజన హక్కుల కోసం పోరాడిన మహానాయకుడని, బీసీల సామాజిక, రాజకీయ అభివృద్ధికి ఆయన పోరాటం నిర్దేశకంగా నిలిచిందన్నారు. ఆవిర్భావం నుండి ఆత్మత్యాగం వరకు ప్రతి ఘట్టం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం అధికారికంగా వర్ధంతి ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, ఇతర శాఖల అధికారులు, బీసీ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల రవాణాపై ఉక్కుపాదం

**అధికారులు బాధ్యతగా పని చేయాలి**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**
**జిల్లాలో మాదకద్రవ్యాల నిరోధానికి పోలీస్‌శాఖ చిత్తశుద్ధితో కృషి**
**జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు**
**కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం**



**మెదక్ జిల్లా బ్యూరో, జూలై 4 (జనం సాక్షి):** మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై ఉక్కుపాదం మోపేందుకు సంబంధిత అధికారులు అధికారులు బాధ్యతగా పని చేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం కలక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజానికి చీడ పురుగులా మారిన మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి సమిష్టి కృషి చేసి యువత, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని అధికారులను ఆదేశించారు. మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై పోలీస్ శాఖ, ఆబ్కారీ శాఖలతో కలిసి మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రేపటి సమాజ నిర్మాతలైన యువత డ్రగ్స్ మహమ్మారి భారిన పడకుండా కాపాడవలసిన బాధ్యత మనందరిపైనా ఉందని, యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు, కుటుంబీకులు పొందే దుఃఖం వివరిస్తూ చెడు అలవాట్లకు మొదటి నుంచి దూరంగా ఉండేలా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల నిరోధానికి పోలీస్‌శాఖ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని, గంజాయి సాగు, వినియోగం, రవాణాకు సంబంధించి క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేసి ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలని అన్నారు. గంజాయి సాగు చేయొద్దని ఏఈవోలతో రైతులకు అవగాహన కల్పించాలని, సాగుచేసే వారిపై కేసులు నమోదు చేసి వారి ఆస్తులు జప్తు చేస్తామని హెచ్చరికలు జారీ చేయాలన్నారు. ఎక్సైజ్ తదితర శాఖలకు పోలీసుశాఖ నుంచి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ మహేందర్ , డీఎస్పీ ప్రసన్న కుమార్, ఇంటర్మీడియట్ అధికారి మాధవి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా పోలీసు యంత్రాంగం, వ్యవసాయ, రవాణా, విద్య, ఎక్సైజ్, అటవీ తదితరశాఖల అధికారులు, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారులు, డీఎస్పీలు, పాల్గొన్నారు.

## చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరువ

**శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ నాయక్**



**నంగునూర్, జులై 4 (జనం సాక్షి)** నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాం శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 2024 -2025 సంవత్సరంలో పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ, 450 మార్కులకు పైన సాధించిన విద్యార్థులకు శాలువాతో సన్మానించి, మెమెంటోస్ ప్రధానం చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ దంత వైద్య శాల చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడారు. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి పిల్లలందరూ కూడా మంచిగా చదువుకొని ఉన్నతి శిఖరాలకు ఎదగాలని దిశా నిర్దేశం చేశారు. ఈ రోజుల్లో ప్రభుత్వ విద్యాసంస్థల్లో అన్ని రకాల వసతులు ఉన్నాయని, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సమాజానికి ఆదర్శంగా నిలవాలని చెప్పి నిర్దేశం చేశారు. అలాగే విద్యార్థులు అందరూ కూడా చదువులోనే కాకుండా సామాజికంగా , ఆర్థికంగా, వ్యాయామపరంగా అన్ని రంగాలలో రాణించాలని డాక్టర్ శ్రీనివాస్ నాయక్ చెప్పారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఇలాంటి కెరియర్ గైడెన్స్ ప్రోగ్రామ్స్ మా పాఠశాలలో నిర్వహించినందుకు గాను మా పాఠశాల తరపున, మా ఉపాధ్యాయుల తరపున డాక్టర్ శ్రీనివాస్ నాయక్‌కి శాలువాతో సన్మానం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్, అశోక్, బాబు, లింగం, విజయ్ కుమార్, రామస్వామి, అశోక్, రజనీకాంత్, నితిన్ పాల్గొన్నారు.

## నాసికరం బియ్యంపై ఫిర్యాదు చేయాలి



ప్రత్యేక సిద్ధాంతి తీసుకుంటుందని అన్నారు. పాఠశాల, కళాశాలలోని కిచెన్, డైనింగ్ హాల్, క్లాస్ రూమ్‌లు, డార్మెటరీ, స్టోర్ రూంలను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరీ, స్టోర్ రూంలను సందర్శించి, బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యతను, సరుకుల స్టాక్‌ను పరిశీలించారు. వంట నూనె, పాలు, పండ్లు, కోడిగుడ్ల నాణ్యత పరిశీలించిన కలెక్టర్, కాల పరిమితి ముగిసిన వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించకూడదని నిర్వాహకులకు సూచించారు. నాణ్యతా లేమితో కూడిన నాసిరకం బియ్యం, ఇతర ఏవైనా సరుకులు పాఠశాలకు కేటాయించబడిన సందర్భాల్లో మండల అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. పాఠశాల సముదాయాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ పట్టికను పరిశీలించి, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వార్డెన్ లు తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా జగన్నాథ రథయాత్ర



**సదాశివపేట జూలై 4 (జనం సాక్షి)** పట్టణంలో ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో శుక్రవారం జగన్నాథ యాత్రను కన్నుల పండుగగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని దుర్గమ్మ గుడి నుండి ప్రారంభమైన రథయాత్ర పట్టణ ప్రధాన వీధుల గుండా బసవ సేవా సదన్ వరకు సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంకీర్తన ఆలపిస్తూ ముందుకు సాగారు. దారి పొడవున స్వామి రథాని లాగడానికి పోటీపడ్డారు. యాత్రతో సదాశివపేట పట్టణం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. యాత్రలో వివిధ రాజకీయ నాయకులు కూడా పాల్గొన్నారు.

## వారాహిదేవి నవరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**న్యాల్ కల్, జులై 4 (జనం సాక్షి) :** న్యాల్ కల్ మండలం, ముంగి ఆదిలక్ష్మి ఆశ్రమంలో కొనసాగుతున్న వారాహిదేవి నవరాత్రి, చండీయాగం ఉత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, భాజపా జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డిలు వేడుకలకు హాజరయ్యారు. శ్రీ ఆదిలక్ష్మి ఆశ్రమ పీఠాధిపతి శ్రీ దేవగిరి మహారాజ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉత్సవ వేడుకలకు శుక్రవారం మధ్యాహ్నం ఎమ్మెల్సీ పాల్గొని శ్రీ ఆదిలక్ష్మి మాతను దర్శించుకొని చండీయాగంలో పలువురు దంపతులతో కలిసి పాల్గొన్నారు. జూన్ 26న ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాలు జూలై 5తో ముగియనున్నాయి. పార్టీ శ్రేణులు, పలువురు భక్తులు ఎమ్మెల్సీ అంజిరెడ్డి, అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డిని ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జనవాడ సంగప్ప, గొల్ల భాస్కర్, జహీరాబాద్, న్యాల్ కల్ మండలానికి చెందిన పలువురు పార్టీ శ్రేణులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా పీర్ల ఊరేగింపు

**శివ్వంపేట జూలై 4 జనంసాక్షి:** మండల కేంద్రమైన శివ్వంపేట, గూడూరు గ్రామాలలో శుక్రవారం ఉదయం పీర్లను ఘనంగా ఊరేగించారు. కులమతాలకు అతీతంగా ముస్లింలు, హిందువులు పీర్లకు ఊదు, బెల్లం, కుడుకలతో దట్టిలు సమర్పించారు. ఈనెల 10న మొహరం పండుగ రోజు పీర్ల ఊరేగింపు నిర్వహించి స్థానిక చెరువుల్లో నిమజ్జనం కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అబ్దుల్ అజీజ్, సల్మాన్, హమీద్, నిజాం యూసుఫ్, ఖాదర్, ముస్లిం యువకులు, హిందువులు పాల్గొన్నారు.






## సిగాచి పరిశ్రమను సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు



**పటాన్చెరు జులై4 (జనం సాక్షి)**

సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన, గాయపడిన కార్మికుల కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆయన పటాన్చెరువు మండలం, పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి ఫార్మా పరిశ్రమను సందర్శించారు. స్పెషల్ సెక్రటరీ రెవెన్యూ, డిజాస్టర్ మేనేజ్మెంట్ శాఖ,అరవింద్ కుమార్, పరిశ్రమలు, కార్మిక శాఖ, స్పెషల్ సెక్రటరీ దాన కిషోర్, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్,అగ్నిమాపక శాఖ అధికారులతో పరిశ్రమలో అగ్నిమాపక శాఖ, పొల్యూషన్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది, పరిశ్రమల శాఖ సిబ్బంది,కంపెనీ ప్రతినిధులు, పోలీసులు ,రెవెన్యూ అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష జరిపారు. ప్రమాదానికి దారితీసిన కారణాలు, పరిశ్రమల భద్రతా ప్రమాణాలు, సేఫ్టీ మెకానిజం నిర్వహణపై సంబంధిత శాఖలతో ఆయన సమీక్షించారు. పరిశ్రమలో రియాక్టర్లు, డ్రైయర్లు, ఫైర్ ఫైట్ సిస్టం, ఉద్యోగుల రక్షణ మార్గాలు, ఇతర భద్రతా అంశాలపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ... ప్రమాదంలో గాయపడినవారికి మెరుగైన వైద్య సేవలందించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. పరిశ్రమల భద్రతా ప్రమాణాలపై పూర్తి స్థాయిలో చర్యలు చేపడతామన్నారు. ప్రమాదంలో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి వివరాలు మృతుల వివరాలు మృతుల ఐడెంటిఫికేషన్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యుల కోసం ఐలా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయక కేంద్రాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సందర్శించారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా త్వరలో మృతుల కుటుంబాలకు క్షతగాత్రుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సహాయ చర్యలు మరింత సమర్థవంతంగా సాగేందుకు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం చెయ్యొద్దు



**ఝరాసంగం,జూలై 4(జనం సాక్షి):**

నర్సరీల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించరాదని ప్రతి నర్సరీలో మొక్కలు పెరిగే విధంగా చూసుకోవాలని ఉపాధి హామీ ఏపిడి బాల్ రాజ్ అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రోడ్డుకు ఇరువైపులా వివిధ మూలాతో కూడిన పూల మొక్కలను పెంచాలన్నారు. త్వరలో నిర్వహించే సామాజిక తనిఖీ బృందానికి ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ సహకరించారు. గ్రామాలకు వచ్చే సామాజిక తనిఖీ బృందాలు ఉపాధి హామీ పనులను పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి సుధాకర్, ఎంపీ ఓ స్వప్న, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త ఎన్.లక్ష్మీకాంత్**

**మహమ్మదాబాద్ జులై 4 (జనంసాక్షి) :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పుట్టపహాడ్ గ్రామంలో గత15రోజులుగా అంబేద్కర్ విగ్రహం పై దాడి చేసిన ఘటన ఎంతో కలకారం రేపింది అంబేద్కర్ విగ్రహానిపై దాడిచేసిన దుండగులను పట్టుకున్న పోలీసులు వివారాలలోకి వెళితే పుట్టపహాడ్ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు తన అన్నచనిపోయిన బ్యానర్ తీసివేయడంతో ముగ్గురు యువకులు విగ్రహంపై దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఎన్.లక్ష్మీకాంత్ అన్నారు. అనంతరం దుండగులను పట్టుకున్న సందర్భంగా15 రోజులుగా కష్టపడి పట్టుకున్న పోలీస్ సిబ్బందికి బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త ఎన్.లక్ష్మీకాంత్ అభినందనలు తెలియజేశారు.



## గిరి జనుల సంక్షేమానికి ప్రత్యేక క్యాంపులు



**రాజాపూర్, జులై4 (జనంసాక్షి) :** గిరిజనుల వికాసానికి, సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి అమలు చేస్తున్న పి.ఎం.ధర్తి ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద జిల్లాలో గుర్తించిన 25 గిరిజన ఆవాసాలలో 25 జూన్ 2025 నుండి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నా మని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్దన్ తెలిపినారు. ఈ సదస్సులలో భాగంగా శుక్రవారం రాజాపూర్ మండలం లోని కుత్నేపల్లి మరియు కొత్త తాండ గ్రామములో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమములో వివిధ శాఖల అధికారులు పాల్గొని, జిల్లా గిరిజన మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము ద్వారా ప్రకటించబడిన ప్రధాన మంత్రి జన జాతీయ ఆదివాసి న్యాయ మహా అభియాన్ మరియు ధర్తి ఆబా జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకముల పై అవగాహన కల్పించారు. అలాగే కార్యక్రమము క్రింద ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు, ఆయుష్మాన్ భారత్ కార్డు, కులం సర్టిఫికెట్లు, కిసాన్ క్రెడిట్ కార్డు, జన్ ధన్ బ్యాంక్ అకౌంట్ , ఉపకారవేతనాలు, ప్రమాద బీమా పథకములు మొదలగునవి లేని వారి పేర్లు గుర్తించి, వారందరికి ఆయా సేవలు అందజేయుటకు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె జనార్ధన్, రాజా పూర్ ఎంపీడీఓ విజయ లక్ష్మి, ఎల్ డీఎం కాల్వ భాస్కర్ , పంచాయతీ కార్యదర్శులు రాధ కృష్ణ, అనురాధ ,ఎంపీఓ వెంకటేశ్వర్లు. ఏపీఎం. రవికుమార్, ఎఇఓ మహేశ్వర్ ఎఎన్ఎం అధికారులు, గ్రామ పెద్దలు, లబ్దిదారులు పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ట్రిబుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థిని శ్రీవిద్య

**జడ్చర్ల, జులై 4 (జనం సాక్షి):**

బాసర ట్రిబుల్ ఐటీ కి జడ్చర్ల పట్టణానికి చెందిన సందోళ్ల శ్రీవిద్య ఎంపికైనట్లు బాదేపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనుమగళ్ళ లక్ష్మి తెలిపారు. శుక్రవారం ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి పత్రికా ప్రకటన ద్వారా తెలుపుతూ బాదేపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో 565 మార్కులు సాధించి మండల టాపరుగా, జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన సందోళ్ల శ్రీవిద్య, బాసర ట్రిబుల్ ఐటీ ప్రకటించిన సీట్లలో శ్రీవిద్య ఎంపిక కావడం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. శ్రీవిద్య మరింత పట్టుదలతో ఉన్నత ఆశయాలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# కౌడిపల్లిలో జర్నలిస్టు రాజు వర్ధంతి

**రాజు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ**




**కౌడిపల్లి జూలై 4,(జనంసాక్షి)**

రాజు మొదటి వర్ధంతి సందర్భంగా కౌడిపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో రోగులకు పళ్ళ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రాజు ఇంటి వద్ద చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా కౌడిపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దుర్గా రెడ్డి, కౌడిపల్లి రామానంద చటర్జీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నాగరాజులు మాట్లాడుతూ...బర్ల రాజు జర్నలిస్టుగా వృత్తి కొనసాగిస్తూ తెర వెనుకాల ఉన్న చీకటి సామ్రాజ్యాన్ని వెలికితీయడంలో తెర పైన చూపడంలో నిజాన్ని నిర్భయంగా రాయడంలో రాజు పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. రాజు చిరకాల కోరిక తన సొంత గ్రామమైన కౌడిపల్లి లో ప్రభుత్వం తరపున జర్నలిస్టులకు కేటాయించిన డబల్ బెడ్ రూమ్ ఇంటిస్థలం కొరకు ఎంతో వేచి చూశాడు. ప్రభుత్వ అధికారులకు సైతం పలుమార్లు కలిసి ఇంటి స్థలం విషయంలో చర్చించగా ప్రస్తుత తాసిల్దార్ ఆంజనేయులు ఆర్ ఐ శ్రీహరిలు మీకున్నా వస్తాయి డబల్ బెడ్ రూమ్ ఇంటి స్థలం కేటాయిస్తాము ఏం అధైర్య పడొద్దు అంటూ హితవు పలకడంతో రాజు ధైర్యంగా డబల్ బెడ్ రూమ్ ఇంటి స్థలం కొరకు వేచి చూస్తూ ప్రమాదవశాత్తు ఇంతలోనే రాజుకి,ఇలా జరగడం జీర్ణించుకోలేకపోతున్నాం అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి రాజు కుటుంబ సభ్యులను ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో బీస పురుషోత్తం, పోల నవీన్, సందీప్, సంగప్ప, రమేష్, శ్రీకాంత్, కాలిక్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.